దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 125 | ది. 16-7-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 125 | Date : 16-7-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |




ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయిన నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె.సారస్వత్ మరియు సీఎం నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ని కలిసిన ఢిల్లీ మెట్రోరైల్ ఎండీ వికాస్. -న్యూఢిల్లీ,జూలై 15 (వార్తాప్రభ) :

# చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలి

- చట్టాలు చేసేది... సంస్కరణలు తెచ్చేది రాజకీయ నేతలే... బ్యూరోక్రాట్లు కాదు
- ఆర్థిక సంస్కరణలకు పీవీ ఆద్యుడు...నేటి ప్రగతికి బీజం వేసింది పీవీనే
- వాజ్‌పేయితో కలిసి పని చేయడం నా అదృష్టం
- మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ కల సాకారమవుతోంది
- మంచి పాలసీలు చేసే వారినే ప్రజలు ఎన్నుకోవాలి
- పీవీ 17 భాషలు మాట్లాడేవారు...నేడు దేశంలో ఒక భాషపైనా చర్చ జరుగుతోంది
- మాజీ ప్రధాని పీవీ స్మారక ఉపన్యాస సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఢిల్లీలో ద లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ నరసింహారావు పేరుతో సదస్సు
- భారత ప్రధానుల మ్యూజియం, లైబ్రరీ ప్రాంగణంలో పీవీ స్మారకోపన్యాస సదస్సు నిర్వహించిన కేంద్ర సాంస్కృతిక శాఖ







**ఢిల్లీ,జూలై 15 (వార్తాప్రభ) :** చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని భారత ప్రధానుల మ్యూజియం, లైబ్రరీ ప్రాంగణంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారకోపన్యాస సదస్సు జరిగింది. ద లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ నరసింహారావు పేరుతో కేంద్ర సాంస్కృతిక శాఖ ఈ సదస్సు నిర్వహించింది. ఇప్పటి వరకు ఐదుగురు మాజీ ప్రధానులకు సంబంధించిన స్మారకోపన్యాస సదస్సులు నిర్వహించిన కేంద్ర సాంస్కృతిక శాఖ... ఆరో సదస్సుగా పీవీ నరసింహారావు స్మారకోపన్యాస సదస్సు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "రాజకీయాల్లోకి యువత రావాల్సిన అవసరం ఉంది. చదువుకున్న యువత రాజకీయాల విషయంలో విముఖత ప్రదర్శిస్తున్నారు. ఇది సరైనది కాదు. నేను యు-వకులైన మంచి రాజకీయ నేతల గురించి వెతుకుతున్నాను. యువత అంతా ఆల్ ఇండియా సర్వీసెస్.. బిజినెస్.. మంచి ఉద్యోగం.. మంచి కెరీర్ అంటున్నారు. కానీ మంచి ఉద్దేశ్యాలు... మంచి భావాలు కలిగిన యువత రాజకీయాల్లోకి రావాలి... అప్పుడే దేశానికి మంచి లీడర్షిప్ వస్తుంది. పబ్లిక్ పాలసీలు రూపొందించేది రాజకీయ నాయకులే. బ్యూరోక్రాట్లు కాదు. ప్రజలకు మంచి చేసేలా విధానాలు రూపకల్పన చేయాలంటే రాజకీయ నేతల వల్లనే సాధ్యం. ఈ విషయాన్ని యు-వతరం గుర్తుంచుకోవాలి. టీడీపీ దేశంలోనే యంగెస్ట్ పార్టీ. టీడీపీలో చాలా మంది యువకులు.. చదువుకున్న వారు ప్రజా ప్రతినిధులుగా ఉన్నారు." అని చంద్రబాబు చెప్పారు.

**పీవీ తెచ్చిన సంస్కరణలు దేశానికి మేలు మలుపు..** "పీవీ గొప్ప రాజనీతిజ్ఞుడు, దూరదృష్టి గల నాయకుడు. పీవీ తెలుగు బిడ్డ అని చెప్పుకోవడానికి తెలుగు వాళ్లు చాలా గర్వపడతారు. పీవీ మన దేశ భవిష్యత్తును ఓ కీలక మలుపు తిప్పిన నాయకుడు. 17 భాషల్లో ప్రావీణ్యం కలిగిన పండితుడు. ఇప్పుడు హిందీ భాష ఎందుకు అనే చర్చను కొందరు తెరమీదకు తెస్తున్నారు. భారతదేశం ఎదుర్కొంటున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలను అర్థం చేసుకున్న పీవీ లాంటి నాయకులు చాలా తక్కువ మంది ఉన్నారు. 1991 వరకు భారతదేశం సోషలిస్టు మోడల్‌ను అనుసరించింది. "లైసెన్స్ రాజ్"గా పిలవబడే నియంత్రణలు వ్యాపారాల అభివృద్ధికి అడ్డుపడ్డాయి. విదేశీ పెట్టుబడులు చాలా తక్కువగా ఉండేవి. ఆర్థిక వృద్ధి రేటు సంవత్సరానికి 3-4% మాత్రమే. 1991లో భారత్ తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు రికార్డు స్థాయిలో పడిపోయాయి. చమురు దిగుమతులకు ఇబ్బందులు కలిగేవి. దేశపు బంగారాన్ని తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి. ఈ సంక్షోభాన్ని అవకాశంగా మలచిన నాయకుడు పీవీ. మెజారిటీ లేకున్నా.. తన రాజకీయ చతురతతో అన్ని పార్టీలను ఒప్పించి పీవీ సంస్కరణలను తెచ్చారు. లైసెన్స్ రాజ్ అరాచకాలకు పీవీ ముగింపు పలికారు. విదేశీ పెట్టుబడులకు బాటలు వేశారు. దిగుమతులపై సుంకాలు తగ్గించి, పన్ను విధానాలను సరళతరం చేసి, ఐటీరంగ మార్కెట్‌ను తెరిచారు. దీంతో భారతదేశం బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. ఆర్థిక సంక్షోభం నుంచి దేశం గట్టెక్కింది. చక్కటి పాలసీలు తెచ్చి అమలు చేస్తే.. మంచి మార్పులు వస్తాయి. ఈ పనిని సమర్థవంతంగా నిర్వహించారు. చైనాలో డెంగ్ జియాపింగ్ ఆర్థిక సంస్కరణలు తెచ్చారు. పీవీ భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు చేపట్టారు. ఓ విధంగా చెప్పాలంటే పీవీని ఇండియా డెంగ్ జియా పింగ్ అని చెప్పొచ్చు." అని ముఖ్యమంత్రి అన్నారు.

**అటల్‌తో కలిశాం... అభివృద్ధి చేశాం...** "చాలామంది ప్రధానులతో కలిసి పని చేశాను...సంకీర్ణ ప్రభుత్వాల్లో కీలక భాగస్వామిగా ఉన్నాను. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ మౌలిక వసతుల అభివృద్ధి, టెలికాం విప్లవానికి బలం ఇచ్చారు. వాజ్‌పేయితో పని చేయడం అదృష్టం. హైవేలు, ఐటీ పార్కులు, ఎగుమతుల ప్రోత్సాహానికి చర్యలు తీసుకున్నాం. 1995లో నేను ఏపీలో రెండో తరం ఆర్థిక సంస్కరణలు తెచ్చాను. నేషనల్ హైవే అభివృద్ధిపై నాటి ప్రధాని వాజ్‌పేయితో చర్చించాం. చాలా దారుణమైన పరిస్థితుల్లో అప్పట్లో రోడ్లు ఉండేవి. దీనికి ఓ విధానాన్ని రూపొందించాం. పైలెట్ ప్రాజెక్టుగా నెల్లూరు-చెన్నై హైవే ప్రాజెక్టు చేపట్టాం. ఆ తర్వాత స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టు తెచ్చాం. అలాగే టెలి కమ్యూనికేషన్స్ రంగంలోనూ విప్లవాత్మక మార్పులకు నాటి ప్రధాని వాజ్‌పేయి నేతృత్వంలో శ్రీకారం చుట్టాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

**రైట్ టైమ్.. రైట్ లీడర్..** "2014లో దేశానికి ఓ మలుపు వచ్చింది. ప్రధాని నరేంద్ర మోదీ డిజిటల్ ఇండియా, మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం ధైర్యంగా, లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2028 నాటికి జర్మనీని దాటి భారత దేశం ఆర్థిక వ్యవస్థలో మూడో స్థానానికి చేరనుంది. ఆర్థిక స్థిరత్వం, జాతీయతా భావం పెంపొందడం, అంతర్జాతీయంగా భారతదేశానికి గౌరవం దక్కడం వంటివి మోదీ నాయకత్వంలో సాధ్యమయ్యాయి.

# లెర్న్.. అన్ లెర్న్.. రీ లెర్న్

- ప్రస్తుత పరిస్థితుల్లో సక్సెస్ కు మంత్రం ఇదే
- డిగ్రీలు కాదు... స్కిల్స్ అవసరం
- స్మార్ట్ వర్క్ తో కూడిన హార్డ్ వర్క్ చేయాలి
- ఆటోమేషన్ వల్ల కొత్త ఉద్యోగాలు వస్తాయి... ఆందోళన వద్దు
- విద్యార్థులకు మంత్రి శ్రీధర్ బాబు దిశా నిర్దేశం




**హైదరాబాద్,జూలై 15 (వార్తాప్రభ) :** 'ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంతో పాటు మనం కూడా మారాలి. కాలం చెల్లిన జ్ఞానాన్ని విడిచిపెట్టి, నిరంతరం నూతన విషయాలను నేర్చుకుంటూ ముందుకు సాగాలి. అప్పుడే సక్సెస్ మనల్ని వరిస్తుంది' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'లెర్న్, అన్ లెర్న్, రీ లెర్న్' అనేది ఇప్పుడు సక్సెస్ కు ఫార్ములా అని వివరించారు. మంగళవారం మాసబ్ ట్యాంక్ లోని తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్) ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన "మన అమెరికా తెలుగు సంఘం(మాట) – టాస్క్ ఫ్రీ ఆన్ లైన్ ఐటీ ట్రైనింగ్" సర్టిఫికేట్ల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. 'ఒకప్పటిలా చేతిలో డిగ్రీ ఉంటే ఉద్యోగాలు వచ్చే పరిస్థితి లేదు. 50 శాతం మంది గ్రాడ్యుయేట్లకు ఉద్యోగాలకు అవసరమైన స్కిల్స్ లేవని నాస్కామ్ గుర్తించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో కనీస అవగాహన ఉండటం లేదని తేల్చింది' అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'ఆటోమేషన్ వల్ల ఉద్యోగాలు కనుమరుగైపోతాయనే ఆందోళన వద్దు. 2025 నాటికి 8.5 కోట్ల ఉద్యోగాలు రోబోలు, ఏఐ వల్ల పోతే... కొత్తగా 9.7 కోట్లు పుట్టుకొస్తాయని వరల్డ్ ఎకానమిక్ ఫోరం తేల్చింది' అని చెప్పారు. 'చేతిలో డిగ్రీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ పై పట్టు ఉంటేనే కొత్త ఉద్యోగాలను సాధించలేరు. క్రిటికల్ థింకింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, టీం వర్క్, అడాప్టబిలిటీ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ లాంటి స్కిల్స్ కూడా అవసరం. ఆ దిశగా విద్యార్థి దశ నుంచే కృషి చేయాలి' అని సూచించారు. 'లక్ష్యం అంటూ లేని జీవితం చిరునామా లేని లెటర్ లాంటిది. విద్యార్థి దశలోనే ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకుని.. ఆ దిశగా నిరంతరం పరిశ్రమించాలి. అపజయాలకు కుంగిపోవొద్దు. తప్పులను సరిదిద్దుకొని మరింత శ్రమించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో స్మార్ట్ వర్క్ తో కూడిన హార్డ్ వర్క్ చేస్తేనే సక్సెస్ వస్తుంది' అని వివరించారు. 'సాంప్రదాయబద్ధంగా కాకుండా వినూత్నంగా ఆలోచించండి. కొత్త ఆలోచనలకు మేం ఎల్లప్పుడూ అండగా ఉంటాం. స్కిల్ కేపిటల్ ఆఫ్ గ్లోబ్ గా తెలంగాణను మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం. నైపుణ్యాభివృద్ధి కోసం మా ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుంది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, టాస్క్ వంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలి. సమాజం కోసం కూడా ఆలోచించాలి' అని సూచించారు. మాట చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, మాట ప్రతినిధులు శ్రీనివాస్, ప్రదీప్, విజయ్ భాస్కర్, నగేష్, కళ్యాణి, డా.విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించండి

- కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు భేటీ
- రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై ఇరువురు మధ్య చర్చ
- నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీతోనూ సీఎం సమావేశం





**న్యూఢిల్లీ,జూలై 15 (వార్తాప్రభ) :** కేంద్ర హెూం మంత్రి అమిత్ షాతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై ఇరువురు నేతలు చర్చించారు. ముందుగా మాజీ కేంద్ర మంత్రి టీడీపీ సీనియ-ర్ నేత అశోక్ గజపతి రాజును గవర్నర్ గా నియమించడంపై హెూం మంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం రాష్ట్రానికి చెందిన పలు అంశాలపై అమిత్ షాతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందించే అంశాలపై సీఎం హెూం మంత్రికి వివరించారు. గత ఏడాదిగా క్లిష్టమైన పరిస్థితుల్లో రాష్ట్రానికి అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలియచేసిన ముఖ్యమంత్రి కేంద్ర సహకారంతో ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని తెలియచేశారు. అయితే ఇప్పటికీ ఆర్థిక వనరుల పరంగా తీవ్రమైన కొరతను ఎదుర్కొంటున్న ఏపీకి కేంద్రం నుంచి మరింతగా సహకారం అందించే అంశాన్ని సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. విభజన వల్ల ఏపీ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని నిధుల కేటాయింపులు చేసేలా చూడాలని 16వ ఆర్థిక సంఘానికి నివేదించామని అమిత్ షాకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. అలాగే రాష్ట్రంలోని కరవు ప్రాంతాలకు నీటిని తరలించేందుకు కీలకమైన పోలవరం %–%బనకచర్ల లింక్ ప్రాజెక్టు అంశాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. పోలవరం నుంచి కర్నూలు జిల్లా బనకచర్ల రెగ్యులేటర్ వరకూ 200 టీఎంసీల వరద నీటిని తరలించేలా ఈ లింక్ ప్రాజెక్టు ప్రతిపాదించినట్లు తెలిపారు. అనుసంధాన ప్రాజెక్టు పూర్తి అయితే కరవు పీడిత రాయలసీమ ప్రాంతానికి దక్కే ఫలితాలను అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించారు. గోదావరి నదిలో ఎగువ, దిగువ రాష్ట్రాల నీటి అవసరాలు తీర్చిన తర్వాత కూడా 90 నుంచి 120 రోజుల మిగులు జలాలు ఉంటాయని ముఖ్యమంత్రి తెలిపారు. నదీ ప్రవాహ మార్గంలో చివరి రాష్ట్రంగా గోదావరి మిగులు జలాలను పూర్తిగా వినియోగించుకునే హక్కు ఏపీకి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు హెూం మంత్రికి తెలియచేశారు. అంతకుముందు ఢిల్లీలోని ముఖ్యమంత్రి నివాసంలో నీతి ఆయోగ్ సభ్యులు వి.కె. సారస్వత్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఎరో స్పేస్, డిఫెన్స్ పరిశ్రమల ఏర్పాటుపై సారస్వత్ తో ముఖ్యమంత్రి చర్చించారు. రాయలసీమ ప్రాంతంలో డిఫెన్స్ పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వం ప్రణాళికలు చేస్తోందని ఈ పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలు ఆ రంగంలో పరిశ్రమలు, పెట్టుబడులు సాధించేందుకు అనుసరించాల్సిన అంశాలపై ఇరువురూ చర్చించారు. అనంతరం ఢిల్లీ మెట్రో రైల్ ఎండి వికాస్ కూడా ముఖ్యమంత్రిని కలిశారు. విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో నిర్మాణంపై సహకారంపై చర్చించారు.

# అశోక్ గజపతిరాజు కోసం రాష్ట్రపతి కార్యాలయం పడిగాపులు!



**విజయనగరం,జూలై 15 (వార్తాప్రభ) :** సాధారణంగా రాజుల దర్పం వేరేలా ఉంటుంది. ఒక్కొక్కరిది ఒక్కో శైలి కూడా. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు అదే తీరు. ఆయన చాలా సింపుల్ గా ఉంటారు. సాధారణ జీవితం గడుపుతుంటారు. విజయనగరం సంస్థానాధీశుడిగా లక్షల ఎకరాల భూములు, వేలకోట్ల ఆస్తులకు సంబంధించి అధినేతగా ఉన్నారు. కానీ సాధారణ జీవితం వైపే మొగ్గు చూపారు. తన కారు తానే తుడుచుకునేవారు. సుదీర్ఘ రాజకీయ నేపథ్యంలో.. ఎక్కడా అవినీతి మరక లేదు. అందుకే కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. భాగస్వామ్య పక్షంగా ఉన్న తెలుగుదేశం పార్టీకి గవర్నర్ పదవి ఇచ్చింది. తెలుగుదేశం ఏకాభిప్రాయంతో అశోక్ గజపతిరాజు పేరును సిఫారసు చేసింది. దీంతో కేంద్రం అధికారికంగా ఆయన పేరు ప్రకటించింది.

**కేంద్రం కీలక నిర్ణయం..** గవర్నర్లతో పాటు లెఫ్టినెంట్ గవర్నర్ లను నియమిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. వారి పేర్లను ప్రకటించింది. అయితే నాలుగు రోజుల కిందట పేర్లను ఖరారు చేస్తూ వారి అభిప్రాయాలను తీసుకోవాలని భావించింది కేంద్రం. సాధారణంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతికి వీరు పేర్లను ప్రతిపాదిస్తుంది. అశోక్ గజపతిరాజు పేరును ఖరారు చేసి పంపడంతో రాష్ట్రపతి కార్యాలయం అశోక్ గజపతి రాజును సంప్రదించే ప్రయత్నం చేసింది. కానీ ఆయన అందుబాటులోకి రాలేదు. దీంతో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కార్యాలయం నుంచి కూడా అశోక్ ను సంప్రదించే ప్రయత్నం చేశారు.

**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIIL JUDGE, KRISHNA AT MACHILIPATNAM**

E.P. 123/2023
in
O.S. 472/2021

Between:
Abdul Rub
-------D.Hr/Plaintiff
And
Singaraju Venkateswara Rao & another
-------J.Drs/Defendants

**NOTICE TO J.Drs/Defendants 1&2 TO STATE OBJECTIONS TO DRAFT DOCUMENT**

1. Singaraju Venkateswara Rao S/o. (late) Rama Rao Hindu, a/a 53 years Dr.No.21-10-17, 3rd Lane Srinagar Colony Satyanarayanapuram VIJAYAWADA
2. Singaraju Leela Mahankala Rao S/o. (Late) Rama Rao, Hindu, 48 years Dr.No.21-10-35, 2nd Lane Srinagar Colony, VIJAYAWADA

Take notice that the decree holder in the above suit presented an application to court that the court may execute on your behalf a deed of registered sale whereof and at 10.30 A.M. the 28th July 2025 is appointed for hearing of the said application and that you are at liberty to appear on the said date and to state in writing objections to the said draft. Otherwise you will be made Exparte.

/By order of Court/

**Mohammed Rizwanullah**
Advocate for D.Hr/Plaintiff
16/502-5A, Near Hyny High School, Machavaram
MACHILIPATNAM

MACHILIPATNAM
Dt.15-07-2025

**శ్రీ పాకనాటి రెడ్డి గారి ధర్మసత్రం,**
**గుడ్లవల్లేరు మం॥ గ్రామము, కృష్ణాజిల్లా**

**షాపు లీజు హక్కుకు బహిరంగవేలం ప్రకటన**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం మరియు గ్రామములో యున్న శ్రీ పాకనాటి రెడ్డి గారి ధర్మసత్రంనకు చెందిన షాపు నెం.3 డోర్ నెం. 3/68 10.6 × 10.4, 11 × 6.5 విస్తీర్ణము గల రెండు గదులు యున్న షాపును అద్దె లైసెన్స్ హక్కునకు స్వాధీనపరచిన తేదీ నుండి 3 సం॥ల కాలపరిమితికి ది. 25.7.2025 శుక్రవారం మధ్యాహ్నం గం॥ 3.00 లకు సదరు సత్రం వద్ద బహిరంగ వేలం నిర్వహించబడును. ఆసక్తి కలవారు రు. 5,000/- లు ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవలయును. పాట అనంతరం హెచ్చు పాటదారుడు 6 నెలల అద్దె వెంటనే చెల్లించవలయును. ఇతర పాట షరతులు పాట సమయమున అడిగి తెలుసుకొనవలెను.

గుడ్లవల్లేరు
10.07.2025

ఇట్లు
పివిఎన్‌వి ప్రసాదరావు
సెల్ నెం. 9985103647

## విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి: కేటీఆర్

**హైదరాబాద్,జూలై 15 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో విద్యార్థుల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ ఘటనలకు, విద్యార్థుల మరణాలకు రేవంత్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో వేలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ తో అనారోగ్యం పాలయ్యారని, వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

# పేదరిక నిర్మూలనకు పీ4ను పరుగులు పెట్టిద్దాం..

- 2029 నాటికి శూన్య పేదరికం లక్ష్యంగా కృషిచేద్దాం
- దార్శనిక ప్రణాళికలు, పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పైనా దృష్టిపెట్టాలి
- 30 శాఖల పరిధిలో 523 కీలక ప్రగతి సూచికలు (కేపీఐ)
- ప్రత్యేకంగా అవగాహన సమ్మేళనాలు నిర్వహించాలి
- నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,జూలై 15 (వార్తాప్రభ) :** పేదరికం నిర్మూలనకు ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం (పీ4) విధానాన్ని పరుగులు పెట్టించి, లక్ష్యాల సాధనకు సమష్టిగా కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో శూన్య పేదరికం–పీ4, జిల్లా, నియోజకవర్గాల దార్శనిక ప్రణాళికలు–కీలక ప్రగతి సూచికలు, పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై కార్యశాల జరిగింది. ఈ వర్క్‌షాప్‌లో ఏడు నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ జిల్లా చాప్టర్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు ప్రతిబింబాలైన పీ4, దార్శనిక ప్రణాళికలు, జనాభా నిర్వహణ విధానంపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని పేర్కొన్నారు. నియోజకవర్గాల్లో వివిధ సమావేశాల సందర్భంగా ఈ మూడు అంశాలపై భాగస్వామ్య పక్షాలతో ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రత్యేకంగా అవగాహన సమ్మేళనాలు నిర్వహించాలన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలనే భావన, పేదలపట్ల సహానుభూతి, పేదల సాధికారతకు సరైన మార్గనిర్దేశనం, మద్దతుపై మాట్లాడాలన్నారు. కుటుంబాలను, గ్రామం/మండలాన్ని దత్తత తీసుకోవడం, ప్రత్యేక అవసరాలకు ఆర్థిక మద్దతుతో పాటు కుటుంబాన్ని పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు అవసరాలను గుర్తించడం, బంగారుకుటుంబాల్లో చేరికకు పరామితులతో పాటు పీ4 అమలుకు సంబంధించి జులై, ఆగస్టు రెండు నెలల కార్యాచరణను కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. గ్రామ సభల నిర్వహణ (జులై 18–ఆగస్టు 5), అవసరాల మదింపు సర్వే, zeropovertyp4.ap.gov.inలో కొత్తగా చేర్చిన అంశాలపై పీ4 ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (పీఎంయూ) కన్సల్టెంట్ సంతోష్ కుమార్ వివరించారు. జిల్లా, నియోజకవర్గాల వృద్ధికి దార్శనిక ప్రణాళికలు: రాష్ట్ర ప్రభుత్వం మార్గనిర్దేశాలకు అనుగుణంగా జిల్లా, నియోజకవర్గాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా దార్శనిక ప్రణాళికలు రూపొందించడం జరిగిందని.. 30 శాఖల పరిధిలో 523 కీలక ప్రగతి సూచికలు (కేపీఐ) ఉన్నాయని.. వీటిలో పురోగతి అభివృద్ధికి కొలమానమన్నారు. శాఖల వారీగా ప్రగతి సూచికలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని, ఉదాహరణకు పశు సంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖల్లో 28 ప్రగతి సూచికలు ఉన్నట్లు వివరించారు. అభివృద్ధి సమాచారాన్ని ఎప్పటికప్పుడు స్వర్ణాంధ్ర వెబ్‌సైట్‌లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. యువ జనాభా తగ్గి వృద్ధుల జనాభా పెరుగుదల వల్ల కలిగే ప్రభావాలు, వృద్ధిరైటుపై జనాభా ప్రభావం, జనాభా సమతుల్యత సాధన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ జనాభా నిర్వహణ విధానం తదితరాలపైనా కలెక్టర్ లక్ష్మీశ అవగాహన కల్పించారు. జనాభా నిర్వహణ విధానంపై అభిప్రాయాలు పంచుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. సమావేశంలో సీపీవో వై.శ్రీలత, గ్రామ, వార్డు సచివాలయాల సమన్వయ అధికారి జి.జ్యోతి, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్వానం లేదన్న టిడిపి సీనియర్ నాయకులు

-ఎన్ ఎస్ టి వి ప్రసాదరావు



**విస్సన్నపేట,జూలై 15 (వార్తాప్రభ) :** గ్రామ గ్రామాన భారీ ఎత్తున సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ సంబరాలు జరుగుతున్న ఈ తరుణంలో సోమవారం రాత్రి కొర్లమండలో జరిగిన కార్యక్రమానికి తమకు ఆహ్వానం అందలేదని టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు అలియాస్ ఎన్ ఎస్ టి వి ప్రసాద్ మీడియా సమావేశం తెలియజేశారు. తాను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్( చిన్ని ) ని ఇటీవల కలిసినప్పుడు గ్రామపంచాయతీ, మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి ఎన్నికల నాటికి వర్గ రహిత తెలుగుదేశం పార్టీ కుటుంబాన్ని ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశానన్నారు.

# ఆడపడుచులకు రక్షణ ఎక్కడ?

-మండల వైసీపీ అధ్యక్షులు ఓలేటి ఆగ్రహం



**విస్సన్నపేట,జూలై 15 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారికపై జరిగిన దాడి పట్ల విసన్నపేట మండలం వైసిపి అధ్యక్షులు ఓలేటి దుర్గారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడపడుచు ఒక రక్షణ లేకుండా పోయిందని వేదికలెక్కి గొంతు చించుకున్న వారందరూ నాకు అధికారం ఇస్తే జొన్న రజక పాలన అందిస్తానన్న వాళ్లు బయటకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు, వైస్ ఎంపీపీ రెడ్డి వెంకట శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి, జిల్లా ముంగా జయరాజ్, పి లక్ష్మయ్య, ప్రకాష్, జయకర్, ఆలీ, ఎంపీటీసీలు గద్దల మల్లయ్య, మేడ తిరుపతిరావు, మండల ప్రజాపరిషత్ కోఆప్షన్ నెంబర్ దస్తగిరి, తిరువూరు ఏఎంసీ మాజీ డైరెక్టర్ రెడ్డి శేషగిరిరావు, వార్డ్ మెంబర్ ఎల్ పవన్ బీసీ నాయకులు పి విక్రం, ముస్లిం నాయకులు బాజీ, కాపు నాయకులు రామవరపు శ్రీను, రెడ్డి నటరాజ్, ఎస్సీ నాయకులు చిన్నప్ప, తదితరులు పాల్గొన్నారు,

# బొబ్బిలిలో జరిగే సిపిఐ 14వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

-సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ



**రాజాం,జూలై 15 (వార్తాప్రభ) :** భారత కమ్యూనిస్టు పార్టీ విజయనగరం జిల్లా 14వ మహాసభలు బొబ్బిలిలో జూలై 26 ,27 మహాసభలు జయప్రదం చేయాలనిసిపిఐ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ కోరారు. రాజాం పట్టణంలో మంగళవారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మూడేళ్లకు ఒకసారి శాఖ మొదలుకొని ఆల్ ఇండియా వరకు మహాసభలు జరుపుకుంటుందని ఈ సందర్భంలోనే విజయనగరం జిల్లా 14వ మహాసభలు బొబ్బిలి కేంద్రంలో జూలై 26 27వ తేదీలలో నిర్వహించుకోవడం జరుగుతుందని ఈ మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి పరిష్కారం దిశగా పోరాటాలు నిర్వహించడానికి ఈ మహాసభ వేదిక కాబోతుందని ఈనెల 26వ తేదీన జరిగే బహిరంగ సభ ర్యాలీ ఈ మహాసభలు జయప్రదం చేయడానికి ప్రజలందరూ తరలిరావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాజాం నియోజవర్గ కార్యదర్శి ఉల్లాకుల నీలకంటేశ్వర్ యాదవ్ , సహాయ కార్యదర్శి కనకరాజు, గంగరాజు, జామి అప్పారావు, సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడం సారె సమర్పించిన హుండీ సేవా సమితి





**పెనుగంచిప్రోలు, జూలై 15 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాడ మాస మహెూత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. వివిధ గ్రామాల నుంచి ముత్తైదులు మహిళలు అమ్మవారికి సమర్పించే ఆషా డ మాస సారె కార్యక్రమం వైభవంగా సాగుతుంది. నందిగామ మండలం చెరుకుంపాలెం, హనుమంతుపాలెం మునగచెర్ల, అనిగిండ్లపాడు, గౌరవరం మరియు వివిధ గ్రామాల నుంచి మహిళలు అమ్మవారికి ఆషాఢం సారెను అత్యంత వేడుకగా తీసుకు వచ్చారు. వేలాది మంది భక్తులు అమ్మవారికి సమర్పించేందుకు ఆషాఢం సారెను శిరస్సున పెట్టుకుని ఆలయానికి రాగా దారిపొడువునా భక్తులు ఆషాఢం సారెకు స్వాగతం పలికి పూజలు చేశారు. అనంతరం ఆలయానికి చేరకుని గర్భాలయంలోని శ్రీ గోపయ్య స్వామికి శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఆషాఢం స సారెను సమర్పించారు. ఆపైన ఆలయ ముఖ మండపంలోని అమ్మవారి ఉత్సవమూర్తుల వద్ద ఆషాడెం సారెను పెట్టి ప్రత్యేక పూజలు చేశారు.

# దాసుకు పార్టీలో సముచిత గౌరవం

- అన్నవితరణ, ఉచిత వైద్య శిబిరం నిర్వహణ



**కాకినాడ,జూలై 15 (వార్తాప్రభ) :** టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసుకు ఎప్పుడు సముచిత స్థానం తగిన గౌరవం ఉంటుందని ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. దాసు జన్మదిన సందర్భంగా ఆయనకు పలువురు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నేతలు కార్యకర్తలు హాజరై భారీ ఎత్తున శుభాకాంక్షలు చెప్పారు. స్థానిక రమణయ్యపేట రోడ్డులో టీడీపీ కాకినాడ రూరల్ పార్టీ కార్యాలయం వద్ద దాసు జన్మదినం సందర్భంగా అన్న వితరణ, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జన్మదినం సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందకరమని వారు వ్యక్తం చేశారు. దాసుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), నిమ్మకాయల చిన రాజప్ప, టీడీపీ నాయకులు చిక్కాల రామచంద్రరావు, పిల్లి అనంతలక్ష్మి, పిల్లి సత్యనారాయణ మూర్తి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, నురుకుర్తి వెంకటేశ్వరరావు, రామదేవు సీతయ్య దొర, దేవి వెంకన్న, మల్లిపూడి వీరు బీజేపీ నాయకులు చిలుకూరి రామ్ కుమార్, ఎనిమిరెడ్డి మాలకొండయ్య, రంబాల వెంకటేశ్వరరావు, గట్టి సత్యనారాయణ తదితరులు హాజరై దాసుకు పూలమాలలు వేసి శాలువాలను కప్పి సన్మానించారు. సుదూర ప్రాంతాల నుంచి హాజరై జన్మదిన శుభాకాంక్షలు చెప్పడం పట్ల వారికి దాసు ధన్యవాదాలు ప్రకటించారు. తన జన్మదినం సందర్భంగా అన్న వితరణ, కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల ఏసుదాసు ఆనంద వ్యక్తం పరిచారు.

# చల్లపల్లి ప్రభుత్వ వైద్యశాలలో ఎక్స్-రే సేవలు ప్రారంభం..

-ఎక్స్ రే యూనిట్ ప్రారంభించిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.





**చల్లపల్లి/అవనిగడ్డ,జూలై 15 (వార్తాప్రభ) :** చల్లపల్లి ప్రభుత్వ వైద్యశాలలో ప్రమాద బాధితుల కోసం ఎక్స్-రే సేవలు ప్రారంభించినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం చల్లపల్లిలోని కస్తూరిబా మెమోరియల్ 30 పడకల ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రూ.10 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఎక్స్-రే యంత్రాలు, ఒక కంప్యూటెడ్ రేడియోగ్రఫీ మిషన్ సేవలను ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఆసుపత్రి మెడికల్ వ్యర్థముల నిల్వకు ఏపీ ఎంఐఎస్ డీసీ నిధులతో నిర్మించిన బయో మెడికల్ వేస్ట్ గదులను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ప్రసూతి వార్డు, జనరల్ వార్డు, క్యాజువాలిటీల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి రొట్టెలు, బిస్కెట్ ప్యాకెట్లు అందచేశారు. కడుపులో నొప్పి బాధపడలేక ఆత్మహత్యా యత్నం చేసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళను పరామర్శించి ఆమెకు ధైర్యం చెప్పారు. ఆసుపత్రిలో పాము కాటు బాధితులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఆసుపత్రిని యాభై పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం దృష్టికి నివేదిక పంపినట్లు తెలిపారు. ప్రతిరోజు 120-150 మంది రోగులకు ఓపీ సేవలు అందిస్తున్న ఈ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పై అంతస్తు వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు గుండెపోటు నివారణకు అవసరమైన అత్యవసర ఇంజక్షన్ అందుబాటులో ఉందన్నారు. పేద ప్రజలు ఈ ఆసుపత్రిలో వైద్య బృందం అందించే ఉత్తమ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ బోయిన శ్రీరంగ శ్రీనివాసరావు, ఎఎంసి చైర్మన్ తోట కనకదుర్గ,వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, డైరెక్టర్లు వరదా హరిగోపాల్, సాంతల కృష్ణవేణి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, ఎంపీటీసీ సభ్యులు మేకా సత్యనారాయణ ప్రసాద్ (బంగారుబాబు), సీఐ కే.ఈశ్వరరావు, ఎస్ఐ పీ.ఎస్.వీ సుబ్రహ్మణ్యం, పంచాయతీ ఈఓ పీవీ మాధవేంద్రరావు, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అవినాష్, డాక్టర్ సుమ, డాక్టర్ ఉమా మహేష్, డాక్టర్ దుర్గా శైలజ, డాక్టర్ వంశీ రామకృష్ణ పవన్, ఫిజియోథెరపీ డాక్టర్ వంశీ, సిబ్బంది పాల్గొన్నారు.

# జడ్పీ చైర్మన్ ఉప్పల హారిక పై దౌర్జన్యం చేసిన ముద్దాయిలును వెంటనే అరెస్ట్ చేయలి

- యస్.పి. కి డియస్పి ద్వారా వినతి పత్రం పంపిన గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజా బెత్ రాణి



**గన్నవరం,జూలై 15 (వార్తాప్రభ) :** ఉమ్మడి కృష్ణ జిల్లా జెడ్పీ చైర్మన్, బి.సి. మహిళ ఉప్పల హారిక పై గత శనివారం గుడివాడలో జరిగిన దాడి సంఘటనలో దోషులను నేటికి అరెస్టుచేయలేదనీ, ప్రజాస్వామ్యంలో ఇలాంటి దుశ్చర్యలు తగవని వెంటనే ముద్దాయిలను అరెస్టు చేయాలని గన్నవరం నియోజకవర్గం లోని ప్రజా ప్రతినిధులుగా మేము డియస్పి ద్వారా జిల్లా ఎస్ పి కి ఈ రోజు అర్జిని పంపినట్లు గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి తెలిపారు. ప్రధానంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ అంటే ఉమ్మడి జిల్లా ప్రధాన పౌరురాలు అని, ఆమేకే రక్షణ లేకుండా శనివారం గుడివాడలో దాడి జరిగిందన్నారు. ఇది హేమమైన చర్యగా తాము భావిస్తున్నామని, నేటికి నాలుగు రోజులైన ముద్దాయిలను ఎందుకు అరెస్టు చేయలేధో పోలీసు యస్ పి ని తెలపాలని కోరామన్నారు. అన్నారు.ఈవిషయాన్నిఎస్పీకి వినతి పత్రం డి.ఎస్.పి.ద్వారా పంపించాలని కోరామని అన్నారు. పోలీసు వారు అధికార పార్టీల వత్తిడికి తలవగ్గి అరెస్టు చేయట్లేదని ప్రజలు భావిస్తున్నారనీ ఆమె ఆరోపించారు.భారత రాజ్యాంగం ప్రకారం ఎవరు దాడి చేసిన ఎంతటి వారైనా అరెస్ట్ చేయాలని రాజ్యాంగం చెపుతుందన్నారు. అందువలన వెంటనే ఆమెకు సెక్యూరిటీ పెంచి రక్షణ కల్పించాలని డిమాండ్ చేసినట్లు మరియు .దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపాం అన్నారు.ఈ కార్యక్రమం లో గన్నవరం మండల ప్రజా పరిషత్ వైస్ చైర్మన్ సాతులూరు శివ నాగ రాజా కుమారి, యం పి టి సి తిరువీధి రవి, వైయస్సార్ జిల్లా నాయకులు సాతులూరు మ్యారీ,ఈదా పద్మ, కునపరెడ్డి రజినీ, కే పూజిత, రత్నమాల, నందిపాటి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీరవల్లి పి ఏ సి ఎస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కలపాల నాని





**హనుమాన్ జంక్షన్,జూలై 15 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లి పి ఏ సి ఎస్ చైర్మన్ కలపాల నాగ వెంకట శివ ప్రసాద్ (నాని) పదవీ బాధ్యతలు స్వీకరించారు.అయనతో పాటు డైరెక్టర్స్ గా బొడ్డపాటి నాగరాజు, మరీదు చెన్నకేశవ ని నియమించారు. ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కలపాల నాని నీ అందరూ శాలువా వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుండపనేని ఉమా వరప్రసాద్, సర్పంచ్ పిల్లా అనిత,ఉప సర్పంచ్ లంక అజయ్, ఎంపిటీసీ అమృత పల్లి సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ పిల్లా రామరావు,మండాది రవీంద్ర, కలపాల శ్రీను, నళీనికాంత్, బుగ్గా శివ, కుంకినూళ్ల శ్రీనివాసరావు, బ్యాంకు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ ను కలిసిన బీబీఏ నాయకులు



**విజయవాడ,జూలై 15 (వార్తాప్రభ) :** విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చందర్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏకే భాష, ప్రధాన కార్యదర్శి కనిశెట్టి వెంకట రంగారావు, కోశాధికారి ముద్దాడ సత్యనారాయణ లు కలిసారు. ఈ సందర్భంగా కోర్టులో గల పారిశుధ్య సమస్యలపై కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే పరిష్కరిస్తానని అలాగే ఈనెల 19వ తారీఖున గల "శుభ్రత, పరిశుభ్రత" జిల్లా కోర్టు ఆధ్వర్యంలో జరుగుతున్నాయని చెప్పగా అందులో తాను కూడా పాల్గొంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ పిళ్ళారవి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ని బెజవాడ బార్ అసోసియేషన్ సభ్యులు సత్కరించారు.

# సమన్యాయం చేయాలన్న జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు



**విస్సన్నపేట,జూలై 15 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో భారతీయ జనతా పార్టీకి నామినేటెడ్ పోస్టుల విషయంలో సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సమన్యాయం చేయాలని జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు ఎన్ సూరిబాబు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్నికి వినతిపత్రం అందించారు.

# దుర్గా భాయ్ దేశ్ ముఖ్ జయంతి వేడుకలు



**కృత్తివెన్ను,జూలై 15 (వార్తాప్రభ) :** స్వాతంత్ర్య సమర యోధురాలు,సంఘ సంస్కర్త దుర్గా భాయ్ దేశ్ ముఖ్ జయంతి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆమె చిత్ర పటానికి పాఠశాల ఉపాధ్యాయులు పూల మాల వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ఈమె గొప్ప స్వాతంత్ర్య సమరయోధురాలు,సంఘ సంస్కర్త, రచయిత్రి, న్యాయ వాది,సామాజిక కార్యకర్త అని కొనియాడారు.ఈమె భారతదేశంలో సామాజిక సర్వీస్ మదర్ గా పిలిచేవారని,నేషనల్ కౌన్సెల్ ఆఫ్ వుమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి చైర్ పర్సన్ గా వ్యవహరించారని,ఆంధ్ర రాష్ట్రం గర్వించదగ్గ మహిళా మూర్తులలో అగ్రగణ్యులుగా చెప్పుకోవచ్చని,ఈమె ఒక మానవతావాదిగా, ఆంధ్ర మహిళాసభ వ్యవస్థాపకురాలిగా బహు ముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తి గడించిన మహనీయురాలని అన్నారు.1975 లో ఈమెకు భారత ప్రభుత్వం పద్మవిభూషణ్,1971 లో నెహ్రూ లిటరసీ అవార్డ్ ఇలా అనేక అవార్డులు అందుకున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు యేసు పాదం, విజయ్ కుమార్, రాజ్యలక్ష్మి, యేసుబాబు, మురళీ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముందస్తు జాగ్రత్తలతో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చు - డాక్టర్ సాయి సందీప్



**కృత్తివెన్ను,జూలై 15 (వార్తాప్రభ) :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోగల గుడి దిబ్బ లో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి సందీప్ ఆధ్వర్యంలో జరిగింది. డాక్టర్ సాయి సందీప్ మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు ఆహారం కలుషితం అగడం వలన నీళ్ల విరోచనాలు టైఫాయిడ్ కామెర్లు మొదలగు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలలో భాగంగా ప్రజలందరూ కాశి చల్లార్చి వడగటం నీరు త్రాగాలని నిల్వ చేసిన ఆహార పదార్థాలు తినరాదని వండిన ఆహార పదార్థాలపై మూతలు పెట్టుకోవాలని, ఆహారం తినే ముందు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని ప్రజలకు అవగాహన కలగజేశారు. డెంగు నివారణ మహెూత్సవాల్లో భాగంగా డెంగ్యూ వ్యాధి రాకుండా ప్రజలందరూ ఇల్లు ఇంటి పరిసరాలను నీరు వారం రోజుల పైబడి నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లేని పక్షంలో టైగర్ మస్కిటో అనే దోమ పెరిగి డెంగ్యూ వస్తుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఆకస్మిక జ్వరం విపరీతమైన తలనొప్పి కీళ్ల నొప్పులు ఉండి రెండు రోజులు పైబడి జ్వరం తగ్గకపోతే రక్తపరీక్షలు చేయించుకుని తగు వైద్య సహాయం పొందాలని ఎవరూ కూడా అశ్రద్ధ చేసి ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీ కె గంగాధర్ రావు హెల్త్ సూపర్వైజర్ మేరీ ఎమ్మెల్యే హెచ్ పి మరియు సిహెచ్ యు సువాసిని ఏఎన్ఎం స్వాతి హెల్త్ సూపర్వైజర్ మరియు ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# త్యాగశీలి దుర్గాబాయి



**పోడూరు,జూలై 15 (వార్తాప్రభ) :** చిన్న వయసులోనే స్వాతంత్ర్య పోరాట సహాయ నిధి కోసం తన చేతి గాజులనే అందించిన త్యాగశీలి దుర్గాబాయి దేశ్ ముఖ్ అని పాఠశాల హెచ్.ఎం కొల్లాబత్తుల సూర్య కుమార్ అన్నారు. పోడూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రచయిత్రి, స్వతంత్ర సమరయోధురాలు, సంఘసంస్కర్త, సామాజిక కార్యకర్త అయిన పద్మభూషణ్ దుర్గాబాయి దేశ్ ముఖ్ జయంతిని మంగళవారం జరిపారు. దుర్గాబాయి జీవిత చరిత్రను టీ.వి ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మట్టా నాగ రాజు, పాఠశాల విద్యార్థులు పాల్గొని దుర్గాబాయికి నివాళులర్పించారు.

# 30 వేల మంది మహిళలకు నాడు రక్షణ లేదన్నారు

- నేడు జిల్లా ప్రథమ పౌరురాలకే రక్షణ కల్పించలేకపోతున్నారు
- ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్



**విస్సన్నపేట,జూలై 15 (వార్తాప్రభ) :** నాటి వైసీపీ ప్రభుత్వంలో జగనన్న జన రంజక పాలనలో 30 వేల మంది ఆడపడుచులను గజ కర్ణ గోకర టక్కు తమర విద్యలతో గ్రామ వాలంటీర్లు మాయ చేశారని మసి పూసి మారేడు కాయ చేశారని దుష్ప్రచారం చేసి గద్దెనెక్కిన వాళ్ళు నేడు కృష్ణాజిల్లా ప్రథమ పౌరురాలు జడ్పీ చైర్ పర్సన్ సోదరి ఉప్పులేటి కల్పనకు రక్షణ కల్పించలేకపోయారని ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. మన భారత రాజ్యాంగం పొందుపరచిన ఆర్టికల్స్ ప్రకారం స్వేచ్ఛకు భంగం కల్పించకూడదన్నారు. పైనున్నవాడు అన్ని చూస్తూనే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ పిల్లి రాజేష్ పాల్గొన్నారు.

# జనం బాట పట్టిన దండకారణ్యం సభ్యులు!!

● పోలీసులు ఎదుట లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు ● వివరాలు వెల్లడి. 25 లక్షల క్యాష్ రివార్డ్ అందజేత ● వనం వీడి... జనంలో కలవండి ● మావోయిజం మత్తులో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు ● రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 15 (వార్తాప్రభ ప్రతినిధి)** 40 సంవత్సరాలు మావోయిస్టు పార్టీలో ఉన్నటువంటి ఇద్దరు సభ్యులు దండకారణ్యం వదిలి జనం బాట పట్టినారు. పోలీసుల ఎదుట మావోయిస్టు సభ్యులు ఆత్రం లచ్చన్న అలియాస్ గోపన్న అలియాస్ రాజప్పు ( 65 ), కోటపల్లి మండలం పారుపల్లి గ్రామం, చౌదరి అంకు భాయ్ అలియాస్ అనితక్క అలియాస్ లక్ష్మి (55), బెజ్జూర్ మండలం ఆగర్గూడ గ్రామం మంగళవారం లొంగిపోయినారు. వీరి వివరాలను మంగళవారం సీపీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, మావోయిస్టులను మీడియా ముందు ప్రవేశపెట్టారు పోలీసులు. మీడియా సమావేశంలో సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ.....పోలీసుల ఎదుట లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు దండకారణ్యం బాట పెట్టి సాధించినది ఏమీ లేదని తెలిపారు. జనజీవన స్రవంతిలో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలి అని మావోయిస్టులందరికీ పిలుపునిచ్చారు. అనంతరం వీరు ఇరువురికి ఉన్నటువంటి 25 లక్షల రూపాయల క్యాష్ రివార్డ్ చెక్ రూపంలో వారికి అందజేశారు సీపీ. కాలం చెల్లిన సిద్ధాంతం మావోయిజమని, మావోయిస్టులకు నేటి యువత దూరంగా ఉండాలని, ప్రజాసంఘాల ముసుగులో దందాలు నిర్వహించవద్దని చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మంచిర్యాల డిసిపి, అడిషనల్ డిసిపి అడ్మిన్, ఏసీపీలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు

# బీసీ పిట్ సెక్రటరీగా శ్రీనివాస్ గౌడ్!!

● ఉత్తరువు పత్రం అందించిన అధ్యక్షులు, నాయకులు
● కార్మికుల సంక్షేమం కోసం విశిష్ట కృషి చేస్తా
● సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా
● బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఓసిపి5 పిట్ సెక్రటరీ జనగాం శ్రీనివాస్ గౌడ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 15 (వార్తాప్రభ ప్రతినిధి)** సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఓసిపి5 పిట్ సెక్రటరీ జనగాం శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక అయ్యారు. ఈ మేరకు మంగళవారం అసోసియేషన్ అధ్యక్షులు, నాయకులు ఉత్తరువు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఫిట్ సెక్రటరీ శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ...... కార్మికుల సంక్షేమం కోసం విశిష్ట కృషి చేస్తా అని అన్నారు. సింగరేణి సంస్థలోని కార్మికుల సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా అని తెలిపారు. తన నియమకానికి కృషి చేసిన దీటి చంద్రమౌళి, పెరుమాళ్ళ శ్రీనివాస్, పెంచాలా తిరుపతి, అరగంటి కృష్ణ, బద్రి శంకర్, పంజాల శ్రీనివాస్, దేవా చారి, వసంత్ కుమార్, చిలుక శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# డిసిఆర్బి ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ కు ప్రశంసాపత్రం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం,భద్రాద్రి జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన నెలవారీ క్రైమ్ సమీక్షా సమావేశంలో భాగంగా కోర్ట్ ఫంక్షనల్ వర్టికల్ నందు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి వివిధ కేసులలో నిందితులకు శిక్షలు పడే విదంగా కృషి చేస్తు డిసిఆర్బి నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో పర్యవేక్షణ విధులు చేస్తున్న ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రశంస పత్రం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, డిసిఆర్బి డిఎస్పీ ఎన్ మల్లయ్య స్వామి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాస్, డిసిఆర్బి సిబ్బంది ఎస్సై ప్రవీణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

# 108అంబులెన్స్ లో ప్రసవం

**నారాయణపేట జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నారాయణపేట జిల్లా అంబులెన్స్ లో మహిళా ప్రసవించిన ఘటన మద్దూరు మండలం చెన్నారెడ్డిపల్లికి చెందిన టి,అనితకు మంగళవారం తెల్లవారుజామున పురిటి నొప్పులు రావడంతో 108 కి సమాచారం రావడంతో హుటాహుటిన అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మగ బిడ్డకు జన్మనిచ్చింది

# ఆలోచన అంతా అభివృద్ధిపైనే!!

● తపనంతా నిధుల కోసమే ● మేడారం మాదిరి సమ్మక్క సారలమ్మ ప్రాంగణం ● రామగుండం సుందరీకరణ, అభివృద్ధిలో నో కాంప్రమైజ్ ● సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్.ఎఫ్.సి.ఎల్. సౌజన్యంతో మౌలిక వసతుల కల్పన ● రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 15 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆలోచన అంతా అభివృద్ధిపైనే, అలాగే తపనంతా నిధుల కోసమే ఉంటుంది అని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం గోదావరి నది ఒడ్డున ఉన్నటువంటి సమ్మక్క సారలమ్మ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. మేడారం మాదిరి సమ్మక్క సారలమ్మ ప్రాంగణం తీర్చిదిద్దడానికి ప్రత్యేక ప్రణాళికలు రచించినట్లు నిధులను సైతం కేటాయించినట్లు తెలిపారు. సమ్మక్క, సారమ్మ జాతర కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి మేర ఆలయ ప్రాంగణం, అమ్మవార్ల గద్దెలు సుమారు ఒక మీటర్ ఎత్తువరకు పెంచుతున్నట్లు తెలిపారు. భక్తులందరికీ కంటికి ఆహ్లాదాన్ని కలిగించే విధంగా అద్భుతమైన నేచర్ పార్క్, రోడ్లు, స్నానపు గదులు టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ, ఎల్ఈడి లైట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్.ఎఫ్.సి.ఎల్. సౌజన్యంతో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన సాగిస్తున్నామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, రామగుండం నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ అరుణశ్రీ, సింగరేణి ఎన్టీపీసీ రామగుండం ఎరువుల కర్మాగారం అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, ఆసిఫ్, ఎల్లయ్య, లింగ స్వామి, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు అవార్డు లభించడం జిల్లాకు గర్వకారణం.

● భద్రాద్రి జిల్లాకు నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు ● ఈ నెల 17న ఐఐటీ బాంబేలో అవార్డు అందుకోనున్న జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ● జీఐఎస్ ద్వారా గ్రామీణ సమస్యల పరిష్కారానికి మార్గదర్శకంగా నిలిచిన విశిష్ట కృషికి గౌరవం




**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జూలై 15( ):జిల్లా యంత్రాంగానికి ప్రతినిధిగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ కు నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు' లభించింది. ఈ అవార్డు జూలై 17, 2025న ఐఐటీ బాంబేలో జరుగనున్న 'ఓపెన్ సోర్స్ జీఐఎస్ డే' లో యిస్రో మాజీ చైర్మన్ కిరణ్ కుమార్ చేతుల మీదుగా ప్రదానం చేయబడనుంది.భారతదేశంలో జిల్లా స్థాయిలో మొట్టమొదటిగా ఓపెన్ సోర్స్ జీఐఎస్ కోహార్ట్' ఏర్పాటు చేసి, గ్రామీణ సమస్యల పరిష్కారానికి జియోస్పేషియల్ టెక్నాలజీని ప్రాక్టికల్గా వినియోగించడంలో కలెక్టర్ విశిష్టమైన కృషి చేశారు. గోదావరి వరదలపై ఫ్లడ్ ప్రిడిక్షన్ అనాలిసిస్ కోసం జీఐఎస్ ఆధారంగా పరిష్కారాలను అమలు చేయడానికి తొలిసారిగా ప్రయత్నాలు చేయడం, గ్రామీణ స్థాయిలో జీఐఎస్ స్కిల్లింగ్, సామర్థ్య నిర్మాణంలో ఉన్నత నమూన రూపొందించడం వలన కలెక్టర్ కు ఈ అవార్డు లభించింది. ఈ ప్రాజెక్టులో తొలి అడుగుగా, జిల్లా కలెక్టర్ చొరవతో ఐఐటీ బాంబే ఫాసీ జీఐఎస్ దాని భాగస్వామి ఎచ్పీఎఫ్ తో కలిసి భారతదేశపు మొట్టమొదటి ఓపెన్ సోర్స్ జీఐఎస్ కోహార్ట్ ను మే 6, 7 తేదీలలో అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీ, కొత్తగూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అగ్రికల్చర్, మైనింగ్, ఇంజనీరింగ్ విద్యార్థులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. క్గిస్ ద్వారా గ్రామీణ సమస్యల పరిష్కారానికి జియోస్పేషియల్ డేటా వినియోగం ఎలా చేయాలో ప్రాక్టికల్గా నేర్పించారు.ఉదాహరణకు, గోదావరి వరదల సమయంలో నీటి స్థాయిని బట్టి ముంపు గ్రామాలను ముందుగానే గుర్తించి హెచ్చరికలు జారీ చేయడ%శీ%, వివిధ పిఎచ్సీ సబ్ సెంటర్ పరిధిలో గల గవర్నమెంట్ స్కూల్స్ నీ జీఐఎస్ ద్వారా మ్యాప్ చేసి, పిఎచ్సీ పరిధిలో విద్యార్థులు ఆరోగ్యం పట్ల డాక్టర్లను అప్రమత్తం చేయటం. ఈ విధముగా , వివిధ శాఖల సమాచారమును, భౌగోళిక సమాచారంతో కలిపి అనాలసిస్ చేసి ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునేలా జీఐఎస్ ఉపయోపడుతుంది. భౌగోళిక డేటా ఆధారంగా క్షేత్రస్థాయి సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలు కనుగొనడం వంటి అంశాలపై ట్రైనింగ్ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం అభివృద్ధి దశలో కొనసాగుతోంది. ఇటువంటిజి ఐ ఎస్ సాఫ్ట్వేర్ అందరికీ అందుబాటులో, గ్రామీణ ప్రాంతాలకు కూడా అందించటం ముఖ్యమైన మైలురాయిగా పేర్కొనవచ్చు.తదుపరి దశలో ప్రతిభావంతమైన విద్యార్థులను ఎంపిక చేసి, ఐఐటీ బాంబే ఫాసీ జీఐఎస్ సహకారంతో ఓపెన్ సోర్స్ జీఐఎస్ ఉపయోగించి, గ్రామీణ సమస్యల పరిష్కారానికి భౌగోళిక సమాచారమును ఏ విధముగా ఉపయోగించాలో విద్యార్థులకు ఇంటర్న్షిప్లు రూపం లో నేర్పించడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి.ఇలా మన జిల్లా అభివృద్ధి పథంలో ముందు ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ఈ ప్రయత్నంలో కృషి పడిన ఎచ్పీఎఫ్ బృందానికి, ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలో నవనీత్ కి అభినందనలు తెలిపారు. ఈ అవార్డు రావడం జిల్లా వాసులందరికీ గర్వకారణం అని వెల్లడించారు.ఈ అవార్డును ఫాసీ(జిస్ ), ఐఐటీ బాంబే, విద్యాశాఖ, భారత ప్రభుత్వం న్మిక్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'నేషనల్ జియోస్పేషియల్ అవార్డ్స్ 2025 (ఎడిషన్ 02)' కింద ప్రదానం చేయనున్నారు. జియోస్పేషియల్ టెక్నాలజీ వినియోగాన్ని ప్రోత్సహించడానికి, 'నేషనల్ జియోస్పేషియల్ పాలసీ 2022' ఇండియన్ స్పేస్ పాలసీ 2023' కు అనుగుణంగా ఈ అవార్డులు అందించబడుతున్నాయి.భారత ప్రభుత్వం 2022 డిసెంబరు 28న జాతీయ జియోస్పేషియల్ పాలసీ 2022 ను ప్రవేశపెట్టింది. దీని ముఖ్య ఉద్దేశ్యం సామాన్య ప్రజలకు జియోస్పేషియల్ సమాచారం అందుబాటులోకి తీసుకువచ్చి, ఆ ఆధారంగా ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించుకునే అవకాశాలను కల్పిస్తూ, జాతీయ అభివృద్ధి మరియు ఆర్థిక శ్రేయస్సుకు బలమైన జియోస్పేషియల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం.ఈ విధంగా జియోస్పేషియల్ టెక్నాలజీని సమర్థంగా వినియోగిస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే విధంగా పనిచేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగాన్ని గుర్తించి జిల్లా కలెక్టర్ కు ఈ అవార్డు లభించడం, జిల్లాకు గర్వకారణం.

# ఝాన్సీ రెడ్డిని విమర్శిస్తే ఎవరిని ఉపేక్షించం

## తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ ఆమ్యా నాయక్



**తొర్రూర్ జూలై 15 (వార్తా ప్రభ)** అన్నం పెట్టిన ఝాన్సీ రెడ్డికి కన్నం పెట్టే విధంగా విమర్శిస్తే పుట్టగతులు ఉండవని తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోతామ్యా నాయక్ అన్నారు. మంగళవారం తొర్రూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి గత కొన్ని రోజులుగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు %డ% పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని వ్యక్తిగతంగా విమర్శిస్తూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేపడుతూ తన భజన బ్యాచ్ తో విమర్శలు చేయించడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా ఝాన్సీ రెడ్డిని అమెరికా నుండి తానే తీసుకొచ్చానని తానే గెలిపించాలని స్థానిక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను తప్పుదోవ పట్టించే విధంగా పలు మీడియాలలో మాట్లాడడం హేయమైన చర్య అన్నారు. ఝాన్సీ రెడ్డి బ్రాండ్ తోనే ఈ ప్రాంతంలో నీ రాజకీయమనగడ కొనసాగుతుందని, సొంతవాడిగా నిన్ను నమ్ముకొని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి కట్టబెట్టడం ఝాన్సీ రెడ్డి భిక్ష అన్న సంగతి గుర్తుంచుకుంటే బాగుంటదని ఆయన హితవు పలికారు. ఆమె ఇచ్చిన పదవితోనే పాలకుర్తి నియోజకవర్గం లో పర్యటిస్తూ శివుడు వరం పొందిన బస్వాసురుడు శివుడి నెత్తినె చేయి పెట్టబోయిన చందంగా నీ తీరు ఉండడం సరికాదన్నారు. నీవు నిజాయితీగల వ్యక్తి అయితే ఝాన్సీ రెడ్డి ఇచ్చిన పదవికి రాజీనామా చేసి మాట్లాడాలని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో కొంతమంది రాజకీయ భిక్షాటకులను గుంపుగా చేసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నష్టం చేకూర్చే విధంగా, ఎర్రబెల్లి దయాకర్ రావు ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలలో తలదూస్తూ నిక్కర్సైన కాంగ్రెస్ పార్టీ నాయకున్ని అని బీరాలు పలికితే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. నీవు ఈ ప్రాంతానికి పరిచయం లేనప్పుడే గత 40 ఏళ్ల కిందనే ఈ ప్రాంతంలో ఓ ప్రభుత్వ ఆస్పటల్ ను చర్లపాలెంలో పాఠశాలను తెలంగాణ ప్రాంతంలో అనేక జిల్లాలలో కోకొల్లలుగా సామాజిక సేవా కార్యక్రమాలు ఝాన్సీ రెడ్డి చేపట్టిన సంగతి తిరుపతి రెడ్డి తెలుసుకుంటే బాగుంటదని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను మరిచి తానే రాజకీయ ప్రవేశం చేశానని చెప్పుకోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఇకనైనా తిరుపరెడ్డి కాంగ్రెస్ పార్టీ పై తీరు మార్చుకొని వస్తే పార్టీ అంతర్గత విషయాలు చర్చించుకోవడానికి ఝాన్సీ రెడ్డి సుముఖంగా ఉందని ఆయన తెలిపారు. మీరు నిజమైన వ్యక్తులైతే పార్టీ సంస్థ గత విషయాలను సమూహంగా కూర్చొని సమస్యను పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. లేనియెడల ఝాన్సీ రెడ్డి పై గాని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల పైన గాని తప్పుడు ఆరోపణలు చేస్తే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి ఝాన్సీ రెడ్డి సమక్షంలో పార్టీ నుండి బహిష్కరించవలసి ఉంటదని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేపడుతున్న వారిని పార్టీ నుంచి బహిష్కరించడం జరిగింది వారిలో చిట్టి మల్ల మహేష్, ఎద్దు మహేష్ ధర్మారపు శ్రీను ధర్మారం వంశీకృష్ణ, లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఓయు జెఏసి అధికార ప్రతినిధి నరేష్ పవర్ కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, టౌన్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ పెద్ద వంగర మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండాల నరసయ్య మేకల కుమార్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష వెలుగు రాజేశ్వరి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మరికల్ కస్తూర్బా పాఠశాలను సందర్శించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట, జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి) :** నారాయణపేట జిల్లా మరికల్ మండలం పసుపుల గ్రామంలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు. పాఠశాలలో తరగతి గదులను పరిశీలించారు.

# హైదరాబాద్

## సంవత్సరానికి 20 రూపాయిల ప్రీమియం తో 2లక్షల ప్రమాద భీమా



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ నివాసులైన బానోతు జైత్రం మరియు కునుషోత హత్తి రామ్ లు ఇటీవల మరణించారు. వారి నామినీలకు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన (పీఎంజేజేబివై) పథకం క్రింద రెండు లక్షల రూపాయిల చెక్కులను భద్రాద్రి కొత్తగూడెం ఎల్.డి. ఎం . రామిరెడ్డి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ పృథ్వీరాజు , అశోక్ చక్రవర్తి అందించారు. ఈ సందర్భంగా ఎల్. డి. ఎం. మాట్లాడుతూ (పీఎంజేజేబివై) మరియు పి యం ఎస్ బి వై పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అద్భుతమైన పథకాలనీ, కేవలం సంవత్సరానికి 436 రూపాయిలతో జీవిత బీమా మరియు 20 రూపాయిలతో ప్రమాద భీమా పొందవచ్చని తెలిపారు. అన్ని బ్యాంక్ శాఖలు మరియు పోస్ట్ ఆఫీసుల ద్వారా ఈ పథకం పొందవచ్చని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామపంచాయతీ లో అవగాహనతో ఇన్సూరెన్స్ నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, జిల్లాలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తికి ఇన్సూరెన్స్ చేయించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో విడ్స్ స్వచంద సంస్థ సీసీ నాగరాజు, కౌన్సిలర్స్ నవీన్, పవన్ కుమార్, కళ్యాణి, సెర్ప్ సిసి శిరీష, బ్యాంక్ మిత్ర చందులాల్, వివో ఏ లీలా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి. యస్.పి. జిల్లా కోఆర్డినేటర్ కిషోర్ సి. యస్. పి లు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పచ్చదనంతో కాలుష్యానికి అడ్డుకట్ట!!

● రామగుండంని సుందరీకరణ చేస్తున్నాం ● 4లక్షల మొక్కలు నాటి హరితఖనిగా మారుస్తాం ● ప్రతి ఒక్కరు మొక్కలు నాటండి, సంరక్షించండి ● రామగుండంకి తోడ్పాటు ఇస్తున్న సీఎం, సిఎండికి కృతజ్ఞతలు ● రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 15 (వార్తాప్రభ ప్రతినిధి)** పచ్చదనంతో కాలుష్యానికి అడ్డుకట్ట వేయవచ్చు అని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం నుండి ఫైవ్ ఇంక్లైన్ చౌరస్తా వరకు మీడియన్ ప్లాంటేషన్ లో భాగంగా సింగరేణి సౌజన్యంతో, రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 8 సంవత్సరాల వయసు గల పచ్చని చెట్లను నాటారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..... రామగుండంని సుందరీకరణ చేస్తున్నాం అని అన్నారు. రోడ్ల మధ్యలో పెద్ద పెద్ద చెట్లతో పాటుగా ఆకర్షణీయంగా కనిపించే పూల మొక్కలను సైతం నాటుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో రామగుండం అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడుతున్నామని, నియోజకవర్గ అభివృద్ధి కోసం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ తోడ్పాటు మరువలేనిది అని ప్రశంసనీయమని కొనియాడారు. 18 నెలల కాలంలోనే అభివృద్ధిని ప్రజలకు అందజేస్తున్నామని, మరో సంవత్సర కాలంలో రామగుండం ఒక అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దబడుతుంది అని స్పష్టం చేశారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ ఇన్చార్ కమిషనర్ అరుణ శ్రీ, సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఫారెస్ట్రీ మేనేజర్ భానోత్ కర్ణ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**కామారెడ్డి, జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** :తెలంగాణ జన సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుంభాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ డిక్లేషన్ పేరుతో పారి బహిరంగ సభ నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో హామీని ఇచ్చింది ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకుంది. కామారెడ్డి జిల్లాతెలంగాణ జన సమితి తరపున ముఖ్యమంత్రి కి మహమ్మద్ అలీ షబ్బీర్ కి మరియు కోదండరాంసార్ కి ప్రత్యేక ధన్యవాదాలు ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అదేస్ఫూర్తితోటి సామాజిక తెలంగాణ దిశగా అడుగులు వేయుట కొరకు రాష్ట్రంలోని వివిధ సామాజిక శక్తులు తెలంగాణ జన సమితి చేసిన పోరాటాలు ప్రయత్నాల మూలంగా ఈరోజు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనే ఆర్డినెన్స్ సాధించుకోగలిగామని ఇది ప్రజా విజయమని తెలంగాణ జన సమితి అభిప్రాయపడుతుంది. తెలంగాణ సాధించుకుంటే రాష్ట్రంలో సామాజిక న్యాయానికి అడుగులు పడతాయని జయశంకర్ నాడు తాను ముచ్చట్లో చెప్పినట్టుగానే ఈరోజు అడవుల దిశ మొదలైందని మేం భావిస్తున్నాం.

# ఎడిటోరియల్

## ఏపీ సీఎంగా పవన్ కళ్యాణ్?!

ఆంధ్రప్రదేశ్‌లో ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకోబోతోంది. ఏపీ ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. మీరు చదివింది నిజమే. అయితే పవన్ కళ్యాణ్ కేవలం నాలుగు రోజుల పాటు మాత్రమే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, అది కూడా ఇంచార్జ్ హోదాలో ఉండనున్నారు. దీనిపై పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది.ఏపీ సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా సీఎం సింగపూర్ టూర్ కొనసాగనుంది. ఈ పర్యటనలో మంత్రులు నారాయణ, నారా లోకేష్, టీజీ భరత్ ఉంటారు. ముఖ్యమంత్రి కార్యాలయానికి చెందిన కీలక అధికారులు సైతం ఈ బృందంతో కలిసి వెళ్తారు. ఈనెల 26 నుంచి 30 వరకు సీఎం బృందం అక్కడ పర్యటించనుంది. అయితే, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రానికి తిరిగి వచ్చేవరకు ఇంచార్జ్ హోదాలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొనసాగనున్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి హోదాలో చూడాలని జనసైనికులు భావిస్తుంటారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పవర్ షేరింగ్ ఇవ్వాలని కూడా ఎక్కువ మంది కోరుకున్నారు. కానీ పవన్ కళ్యాణ్ మాత్రం చంద్రబాబు సీనియారిటీ, ఈ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా డిప్యూటీ సీఎం హోదాతో సరిపెట్టుకున్నారు. అయితే, జనసైనికుల్లో మాత్రం పవన్ సీఎం కావాలన్న ఆకాంక్ష తగ్గలేదు. పవన్ తో సమానంగా మంత్రి లోకేష్‌కు డిప్యూటీ సీఎం హోదా ఇవ్వాలని టీడీపీ నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. అప్పట్లో జనసైనికులు కూడా పవన్ కళ్యాణ్‌కు సీఎం పోస్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు పార్టీల మధ్య సోషల్ మీడియా వార్ కూడా జరిగింది. ఈ తరుణంలో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా స్పందించాల్సి వచ్చింది. పార్టీ శ్రేణులకు కంట్రోల్ చేశారు కూడా. పదవుల విషయంలో బహిరంగంగా మాట్లాడవద్దని ఆదేశించారు. టీడీపీ నాయకత్వం సైతం అప్పట్లో అప్రమత్తమై, తమ పార్టీ శ్రేణులకు అదే తరహా ఆదేశాలు ఇచ్చింది.ప్రస్తుతం కూటమి సమన్వయంతో ముందుకు సాగుతోంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మధ్య మంచి సంబంధాలే కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో పెద్ద ఎత్తున పరిశ్రమల స్థాపన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ తరుణంలోనే భారీగా పెట్టుబడులను ఆహ్వానించాలని భావిస్తోంది. అందుకే ఇప్పుడు చంద్రబాబు నేతృత్వంలోని ఓ బృందం సింగపూర్ వెళ్తోంది. నాలుగు రోజులపాటు వారి పర్యటన కొనసాగనుంది. సీఎం సింగపూర్ వెళ్తున్న నేపథ్యంలో డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కళ్యాణ్‌కు ఇంచార్జి సీఎంగా బాధ్యతలు అప్పగిస్తారని సమాచారం. అయితే, పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చూడాలనుకున్న జనసైనికులకు మాత్రం ఈ వార్త ఎంతో ఆనందాన్ని ఇస్తోంది.

# ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు ఆషాఢ సారె సమర్పించిన ఎమ్ పి సతీమణి కేశినేని జానకి లక్ష్మీ

● ఆషాఢమాసోత్సవాలలో భాగంగా టిడిపి పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళా విభాగం సభ్యులతో కలిసి....... సారె సమర్పించిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సతీమణి కేశినేని జానకి లక్ష్మీ







**విజయవాడ పశ్చిమ జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా కమిటీకి చెందిన 300 మంది మహిళలతో ఊరేగింపుగా కనకదుర్గమ్మ ఆలయానికి చేరుకున్న కేశినేని జానకి లక్ష్మీ మంగళవారం అమ్మవారికి సారె సమర్పించారు.పశ్చిమ నియోజకవర్గంలోని ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంపు కార్యాలయం నుంచి బయలు దేరి పంజా సెంటర్ నుంచి బ్రాహ్మణ వీధి మీదుగా అమ్మ వారి ఆలయానికి కేశినేని జానకి లక్ష్మీ,పశ్చిమ తెలుగు మహిళా బృందాలు చేరుకొన్నారు.ఆలయ అధికారులు స్వాగతం పలికి అమ్మ వారి దర్శనం కల్పించి, వేద పండితుల ఆశీర్వాదం అనంతరం అమ్మ వారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని ఆలయ అధికారులు అందజేశారు.

**కేశినేని జానకిలక్ష్మి కామెంట్స్** ప్రతి ఏడాది లానే ఈ ఏడాది కూడా తెలుగు మహిళ సభ్యులతో కలిసి అమ్మవారికి సారె సమర్పించటం ఎంతో ఆనందందగా వుందన్నారు.ఎన్డీయే కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషం గా ఉన్నారని ఆమె హర్షం వ్యక్తం చేశారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, పశ్చిమ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత, ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి, ఎన్టీఆర్ జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ మాధవి, స్టేట్ అంగన్ వాడీ కో-ఆర్డినేటర్ మాధవి, టిడిపి మహిళ నాయకురాలు బంకా నాగమణి, టిడిపి 35వ డివిజన్ అధ్యక్షురాలు బుదాల నందకుమారి, 50వ డివిజన్ అధ్యక్షురాలు కొప్పుల అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా దుర్గ గుడి కార్యనిర్వాహణాధికారి వారి చేతుల మీదుగా నాయి బ్రాహ్మణుల వారు శ్రీ అమ్మవారికి ఆషాడ సారే సమర్పణ





**విజయవాడ పశ్చిమ జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి కె శీనానాయక్, ప్రత్యేక శ్రేణి ఉప కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మంగళవారం నాయి బ్రాహ్మణులు తో పాటుగా ఆలయ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, పర్యవేక్షకులు, ఇతర పరిపాలన సిబ్బంది పాల్గొనగా కేశఖండన శాల్లో పూజా కార్యక్రమం నిర్వహించారు. తదుపరి అత్యంత భక్తిశ్రద్ధలతో డబ్బులు వేషధారణుల నడుమ గొప్ప ఊరేగింపుగా 400 మంది నాయి బ్రాహ్మణ కుటుంబీకులు పాల్గొన్నారు. కనులు విందుగా ఈ కార్యక్రమము జరుపుకొని శ్రీ అమ్మవారికి ఆషాడ సారే, వస్త్రములు సమర్పించారు.

# నాలుక చీరేస్తా- కొల్లు రవీంద్ర.

## పేర్ని జయసుధ అమాయకురాలు, చేసింది అంత పేర్ని నానినే.



**మచిలీపట్నం జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నీచ సంస్కృతి రాజకీయాల లో పనికిరాదు అని ప్రజలు 50 వేల ఓట్ల తేడాతో ఓడకొట్టారు అని గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు మాట్లాడుతూఅచ్చోసిన ఆంబోతుల్లా వైసీపీ నేతలు బరితెగించి మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని, వైసీపీ నేత పేర్ని నాని మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. పేర్ని నాని వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారసత్వంగా వచ్చిన వ్యాపారాలను అవినీతి సంపాదన అని చెప్పడానికి వైసీపీ నేత పేర్ని నానికి సిగ్గుండాలన్నారు. కొడుకుతో గంజాయి వ్యాపారం చేయించి నియోజకవర్గంలో యువత జీవితాలను బుగ్గి చేసిన నీచుడు పేర్ని నాని అన్నారు. కొడుకుని అందలం ఎక్కించాలని అక్రమ సంపాదనను కుమ్మరించినా.. ప్రజలు ఈడ్చి తన్నారు. అయినా సిగ్గులేకుండా పోయిందన్నారు. మా తాత ముత్తాతల నుండి ఉన్న ఆస్తుల్ని చూపించి.. నేను అవినీతి సొమ్ము కూడబెట్టుకున్నానని చెప్పడంపై మండిపడ్డారు. ఐదారు దశాబ్దాల క్రితమే వందలాది మందికి మా నాన్న ఉపాధి కల్పించారు. వారు కష్టార్జితంతో ఎంతో మందికి ఉపాధి కల్పించిన చరిత్ర మా కుటుంబానిది. ఇసుకలో దోపిడీ చేశానని చెబుతున్న పేర్ని నాని.. రామాలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధమా? మా నాన్న రాసిన వీలునామా ప్రకారం ఆస్తులు పంచుకున్నాం. దాన్ని కూడా రాద్ధాంతం సృష్టించి కుటుంబాల మధ్య గొడవలు సృష్టించేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు. లంకిశెట్టి భూములకు 2016లో రిజిస్ట్రేషన్ చేయించి రూపాయికి మూడు రూపాయలు కట్టించింది మీరు కాదా? ఇళ్లు కట్టుకోవాలనుకున్నవారికి పర్మిషన్లు ఇవ్వడానికి కూడా డబ్బులు డిమాండ్ చేసిన పేర్ని నాని కూడా మాట్లాడడం హాస్యాస్పదం.

మచిలీపట్నంలో రెడీ మిక్స్ ప్లాంట్స్ లేకపోవడంతో మేఘా నుండి కాంక్రీట్ తెప్పించుకుంటే కాంక్రీట్ తిన్నానని అనడానికి సిగ్గుండాలి. రాజారత్నపురం ప్రాంతంలో మా నాన్న, తాత భూములు సేకరించి అక్కడ రైస్ మిల్లు ఏర్పాటు చేశారు. చెరువుల కారణంగా ఇబ్బంది ఎదురైతే వాటిని ఐస్ ఫ్యాక్టరీగా మార్చారు. వాటిని మా అన్న, వారి కుమారులు నడుపుతున్నారు. దాన్ని కూడా రాద్ధాంతం చేయాలని ప్రయత్నించడం పేర్ని నాని నీచ మనస్తత్వానికి నిదర్శనం. కుటుంబాల మధ్య చిచ్చు పెట్టడమే లక్ష్యంగా పిచ్చి పిచ్చి వ్యాఖ్యలు చేస్తే నాలుక చీరేస్తా. నా కుటుంబం గురించి గానీ, కుటుంబ సభ్యుల గురించి గానీ తేడాగా మాట్లాడితే క్షమించేది లేదు. మచిలీపట్నంలో చిన్న పరిశ్రమ పెట్టుకుని పది మందికి ఉపాధి కల్పించేందుకు ప్రయత్నిస్తున్న నా కొడుకు గురించి తేడాగా మాట్లాడుతావా? నీ కొడుకులా నా కొడుకు గంజాయి వ్యాపారం చేయడం లేదు. మర్యాదగా మాట్లాడినపుడు మర్యాదగా వ్యవహరిస్తాం.. తేడాగా మాట్లాడితే నాలుక చీరేస్తాం. నేను సంపాదించే ప్రతి రూపాయికి, ఖర్చు చేసే ప్రతి పైసాకు లెక్క ఉంది. అవినీతి చేస్తున్నామని మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. పేర్ని జయసుధ అమాయకురాలని, పేర్ని నాని మంత్రిగా ఉన్న సమయంలో అవినీతికి పాల్పడ్డాడని ఆ పాపమే అతని భార్యకు శాపం గా మారిందన్నారు.సివిల్ సప్లైస్ మినిస్టర్‌గా ఉన్న కొడాలి నానిని అడ్డం పెట్టుకుని, రవాణా శాఖ మంత్రిగా రేషన్ వాహనాల కొనుగోలులో కమిషన్లు దండుకోవడం వాస్తవం కాదా? రేషన్ బియ్యం బొక్కేయడం వాస్తవం కాదా. నేను కట్టించిన రామాలయం గురించి మాట్లాడుతున్న పేర్ని నానికి బుర్ర పని చేస్తుందా అన్నారు. వైసీపీ ఐదేళ్ల అరాచకాలను చూసిన ప్రజలు గెలిపించడం కష్టమని తెలిసి.. కొడుకుని నిలబెట్టాడు. భార్య పేరుతో గోదాము కట్టించి.. 8000 బస్తాల బియ్యం దారి పట్టించి దొరికిపోవడంతో డబ్బు చెల్లిస్తానన్నాడు. దొంగ పట్టాల పంపిణీతో ప్రజల్ని నిండా ముంచాడు. ఇప్పుడు కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తే తాట తీస్తాం.మీ అరాచక పాలన కారణంగా మిమ్మల్ని 151 సీట్ల నుండి 11 సీట్లకు పరిమితం చేశారు. ఇలాగే వ్యవహరిస్తే జీరో చేయడం తథ్యం. రాష్ట్రంలో ఉండే ప్రతి ఆడబిడ్డను తల్లిగా, చెల్లిగా భావించే సంస్కృతి మాది. ఆడ బిడ్డల గురించి అడ్డగోలుగా మాట్లాడితే తోలు వలిచేస్తామని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ప్రజలకు జవాబుదారీగా , ప్రజాస్వామ్య బద్దంగా నడుచుకుంటున్నాం. మాకు చేతకాక కాదు.. చేవ చచ్చి కాదు. ప్రజలు ఇచ్చిన తీర్పుకు గౌరవించి ప్రజాస్వామ్యబద్దంగా నడచుకుంటున్నాం.అక్రమ కేసు పెట్టినా, ఇంటిపైకి పోలీసుల్ని పంపించినా మౌనంగా ఉన్నామంటే అది కేవలం మా సంస్కారం. నీ అరాచకం కారణంగా మా మావయ్యను కోల్పోయాం. మీ దుర్మార్గాలు, అక్రమ కేసుల కారణంగా మానసికంగా కృంగిపోయి మాకు దూరమయ్యారు. చిన్నప్పటి నుండి కష్టబడి పైకి వచ్చిన వ్యక్తిని ఎన్ని రకాలుగా దూషించావో మరిచిపోయావా? మీరు అడ్డగోలుగా వాగుతూ పోతే చూస్తూ ఊరుకోము, తిరబడటానికి ఎంతో సమయం పట్టదని గుర్తుంచుకోవాలన్నారు. మా పార్టీ నాయకుల్ని మేము అదుపు చేస్తున్నాం కాబట్టే వైసీపీ నాయకులు విర్రవీగుతున్నారు. జగన్ రెడ్డి సైకో కాబట్టే.. తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేసినోడికి, చంద్రబాబు ఇంటిపై దాడి చేసినోడికి, పల్నాడులో దాడి చేసిన వారికి పదవులు కట్టబెట్టారు. ప్రశాంతి రెడ్డి గురించి తప్పుగా మాట్లాడిన వారిని అదుపు చేయాల్సింది పోయి.. సమర్ధించబట్టే వైసీపీ నేతలు పేట్రేగిపోతున్నారు. ఇలాంటి అరాచక శక్తుల్ని రాష్ట్రం నుండి తరిమి కొట్టాలి. అరాచకాన్ని, దాదుల్ని, హత్యల్ని ప్రోత్సహించే వారిని ప్రోత్సహించడమంటే.. మన భవిష్యత్ తరాలను నాశనం చేసుకోవడమేనని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, మాజీ గ్రంథాలయ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, తెలుగుదేశం నాయకురాలు కరెడ్ల సుశీల, పాలకుర్తి పద్మ, కార్పొరేటర్ మారగాని సమతకీర్తి తదితరులు పాల్గొన్నారు

# పి 4 కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి - జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన పి 4 కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం ఆయన కలెక్టరేట్ లోని తన చాంబర్లో స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యసాధనలో భాగంగా పి 4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్షిప్) కార్యక్రమం అమలు పురోగతిపై నియోజకవర్గాల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు. ఈ క్రమంలో అమరావతి రాష్ట్ర సచివాలయం నుంచి వచ్చిన ప్రణాళిక విభాగం అసిస్టెంట్ మేనేజర్ దుర్గాప్రసాద్ పి 4 కార్యక్రమ ముఖ్య లక్ష్యాలు, కీలక పనితీరు సూచికలు, జనాభా నిర్వహణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో పేదరిక నిర్మూలనలో పి 4 కార్యక్రమం కీలకంగా వ్యవహరించనున్నదని, పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన సమస్యలు, సలహాలు సూచనలు తెలియజేయాలని కోరారు. అర్హులైన పేద కుటుంబాలను గుర్తించడంతో పాటు వారిని దత్తత తీసుకునేందుకు మార్గదర్శిలను గుర్తించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్గదర్శిలు బంగారు కుటుంబాలను ఎంచుకునే క్రమంలో ఆన్లైన్ పోర్టల్ లో కేవలం కుటుంబ యజమాని పేరు మాత్రమే కాకుండా కుటుంబంలోని సభ్యులందరి పేర్లు తదితర వివరాలు ప్రదర్శతమయ్యే విధంగా చూడాల్సిన అవసరం ఉందని, అదేవిధంగా ఒకే బంగారు కుటుంబాన్ని అవసరాల వారీగా ఎక్కువ మంది మార్గదర్శిలు ఎంచుకునే సౌలభ్యం ఉండాలని ప్రణాళిక విభాగం అసిస్టెంట్ మేనేజర్ కు సూచిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో మరిన్ని మార్పులు చేర్పులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు జెడ్పి సీఈవో కన్నమనాయుడు, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్, డిపిఓ డాక్టర్ జె అరుణ, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, మార్కెటింగ్ ఎడి నిత్యానంద్, సిపిఓ ఎస్ భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రతి గడపకు తీసుకెళ్లటమే సుపరిపాలన తొలి అడుగు లక్ష్యం



**ఇబ్రహీంపట్నం, జులై 15 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీలో 5 వ వార్డు పరిధిలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజవర్గం పరిశీలికులు దారునాయక్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారి యొక్క అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జంపాల సీతారామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు జెట్ స్పీడ్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో అమలు జరుగుతున్నాయని చెప్పారు.ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన సంక్షేమ అభివృద్ధి చేరుతుందని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆటో కార్మికులకు 15 వేల రూపాయలు ప్రారంభమవుతాయని తెలిపారు. మైలవరం నియోజవర్గం అభివృద్ధి పట్ల ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, విజయవాడ పార్లమెంటు సభ్యులు శ్రీ కేశినేని శివనాథ్ ( చిన్ని) లు ప్రజల సంక్షేమంపై ఆయన చూపిస్తున్న నిరంతర దృష్టిని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస రావు, కౌన్సిలర్ గోపాలరావు,కొయ్య నెహ్రూ,చినుకుని విజయ,మేడ శ్రీనివాసరావు, ముస్లిం మైనార్టీ నాయకులు అఫ్సర్,రామోజీ, స్థానిక పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మామిడూరు తూర్పుపల్లిలో పొలం పిలుస్తుంది



**చేజర్ల జూలై 15 (వార్తాప్రభ)** మండలంలోని మామూడూరు తూర్పుపల్లి రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి పి.హిమబిందు మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ఈపంట నమోదు క్రాప్ ఇన్సూరెన్స్ గురించి తెలియజేశారు.పంట రుణం తీసుకోని రైతులు వరి పంటకు రైతు వాటా ఎకరానికి 840 వేరు సెనగ కు ఎకరానికి 280 రూపాయలు సిఎస్సీ సెంటర్లను సంప్రదించి చేసుకోవాలని తెలియజేశారు.టాటా ఎఐజి జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేట్ లిమిటెడ్ ఏజెన్సీకి చెల్లించుకోవాలని తెలియ జేశారు.వరి పొలాలను సందర్శించడం జరిగింది.వరి పైరులో మైట్ నివారణకు ఒబెరాన్ మందును పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సుజాత వివిఎలు శ్రీను విజయ మరియు రైతులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అనురాగ దేవత అమ్మ



తల్లి మనసు చల్లన
మల్లె వోలె తెల్లన
సదనంలో దీవెన
ఎదిగేందుకు వంతెన
అమ్మ ఇంట వెలుతురు
పరిమళించు అత్తరు
గౌరవిస్తే గనుక
దీవెనలు చూచెదరు
తల్లి పలుకు తీయన
చూడ మధుర భావన
దేవత ప్రతిరూపము

చేయరాదు చులకన
ఇంటికి ప్రాకారము
ధ్వనించే ఓంకారము
మాతృమూర్తి భువిలో
పారిజాతము దివిలో
అమ్మది అగ్రస్థానము
ఆమెకివ్వు గౌరవము
మనసే నవనీతము
సుమధుర సంగీతము

**గద్వాల సోమన్న,**
9966414580

# మచిలీపట్నం లో మేరా యువభారత్ ఆధ్వర్యంలోవరల్డ్ సిల్క్ కార్యక్రమం



**మచిలీపట్నం జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వశాఖ శాఖ మేరా యువభారత్ మై భారత్ కృష్ణా జిల్లా స్కిల్ డెవలప్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మచిలీపట్నం పద్మవతి మహిళా డిగ్రీ కళాశాల నందు వరల్డ్ యూత్ స్కిల్ డే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేరా యవ భారత్ మై భారత్ ప్రతి ఒక్కరూ మైభారత్ పోర్టల్ రిజిస్టర్ కావాలని తద్వారా అనేక కార్యక్రమాలను మై భారత్ పోర్టల్ ద్వారా నేర్చుకోవాలని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వెబ్ డిజైన్ యాప్ డెవలప్మెంట్ వంటి అనేక అంశాలను జోడించి యువతకు అందించడం జరుగుతుందని నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి ఎంమ్ ఎల్. అదిత్య మాట్లాడుతూ ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అనేక ఏఐ ఆధారిత కోర్సులను విద్యార్థులకు యువతకు అందించడం జరుగుతుందని ప్రముఖ ఎక్స్పర్ట్ తో ఎప్పటికప్పుడు వారికి ఎక్స్పీరియన్స్ లెర్నింగ్ ఇవ్వడం ద్వారా వారు జీవితంలో మంచి అవకాశాలు పొందుతారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకూరి శ్వేతా. పి. రాము తదితరులు పాల్గొన్నారు ప్రతిభ వంతులైనా విద్యార్థిని లకు సర్టిఫికెట్స్ ను అందజేశారు

# ఘనంగా హెచ్ పీసీఎల్ ఫౌండేషన్ డే



**ఇబ్రహీంపట్నం, జులై 15(వార్తా ప్రభ ప్రతినిధి):**హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ ఫౌండేషన్ దినోత్సవాన్ని కట్టుబడిపాలెం హిందూస్తాన్ ఆయిల్ కంపెనీ లో కార్మికుల సమక్షంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ పీసీఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 1971లో పాకిస్థాన్ - భారత్ యుద్ధ సమయంలో కాల్ టాక్స్ అనే కంపెనీ ఉండేదని, ఆ యుద్ధ సమయంలో చమురు సమయానికి అందించక సైనికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఏదైనా ఎమర్జెన్సీ సమయంలో ఆయిల్ కావాలంటే ప్రైవేట్ కంపెనీని నమ్ముకుంటే ఇబ్బందులు వస్తాయని కాల్ టాక్స్ సంస్థను 1974లో ప్రభుత్వం తరుపున ఆయిల్ కంపెనీని జాతీయం చేశారన్నారు. హెచ్ పీసీఎల్ 51 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్మికులకు బహుమతులు ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు, కాంట్రాక్టర్లు, కార్మికులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి టి బి ముక్తి అభియాన్ ప్రోగ్రామ్ నిర్వహణ



**విజయవాడ పశ్చిమ జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి**కొత్తపేట షేక్ రాజా సాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రి టి బి విభాగం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి టిబి ముక్తి భారత్ అభియాన్ ప్రోగ్రాం మంగళవారం నిర్వహించారు. కొత్తపేట డౌన్ యు పి హెచ్ సి, లో వించిపేట యు పి హెచ్ సీ లో డాక్టర్ పద్మ నాగేంద్ర రావు సమక్షంలో మంగళవారం సి వై టి బీ టెస్టు లు నిర్వహించారు. ప్రతి యు పి హెచ్ సీ సెంటర్ లో 20 టెస్ట్ లను చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తపేట టీబీ యూనిట్ సిబ్బంది మరియు ఆశా వర్కర్లు,ఏ ఎన్ ఎమ్ లు పాల్గొన్నారు.

# కేతనకొండ హౌసింగ్ సొసైటీ వివాదంపై సంచలన తీర్పు

**- ఏపీ రెరా కీలక ఆదేశాలు**
**- ప్లాట్ల కొనుగోలుదారులకు భారీ ఊరట**

**ఇబ్రహీంపట్నం, జూలై 15 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (ఏపీ రెరా) మంగళవారం రియల్ ఎస్టేట్ రంగంలో ఓ సంచలన తీర్పును వెలువరించింది. కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలు సభ్యుల నుంచి అధిక వసూళ్లకు పాల్పడటం, ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయకపోవడం వంటి వాటిపై తీవ్రంగా స్పందించింది. కేతనకొండలో ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం పేరుతో ఏర్పాటైన సొసైటీ సభ్యుడు ఐ.నాగ విష్ణు శివ కేశవరావు ఫిర్యాదు దాఖలు చేసిన కేసులో ఏపీ రెరా హౌసింగ్ సొసైటీలకు చెంపదెబ్బ లాంటి ఆదేశాలు జారీ చేసింది.

**ముఖ్య అంశాలు**

**అదనపు వసూళ్లకు చెక్** రిజిస్టర్డ్ సేల్ డీడ్‌లో పేర్కొన్న ధర కంటే ఎక్కువ మొత్తాన్ని వసూలు చేయకూడదని సొసైటీలకు రెరా స్పష్టం చేసింది. డెవలప్‌మెంట్ ఛార్జీల పేరుతో చదరపు గజానికి రూ.1,200 అదనంగా వసూలు చేయాలనే డిమాండ్‌ను చట్టవిరుద్ధంగా ప్రకటించింది.

**ప్లాట్ల స్వాధీనం తప్పనిసరి** ఫిర్యాదుదారుడికి చెందిన ప్లాట్ నెం 353ను 30 రోజుల్లోగా అప్పగించాలని సొసైటీని ఆదేశించింది. ఆలస్యానికి వడ్డీ ప్లాట్ ధరపై వసూలు చేసిన మొత్తానికి, డిపాజిట్ చేసిన తేదీ నుంచి స్వాధీనం అప్పగించే వరకు 11 శాతం (ఎస్ బీఐ ఎంసీఎల్ఆర్ 9 శాతం ం 2 శాతం) వడ్డీ చెల్లించాలని రెరా ఆదేశించింది. కోవిడ్-19 మినహాయింపు కాలం దీనికి వర్తించదు.

**బై-లాస్ అడ్డుగోడ కాదు** సొసైటీల అంతర్గత బై-లాస్‌లు లేదా జనరల్ బాడీ తీర్మానాలు రిజిస్టర్డ్ సేల్ డీడ్‌లు, రెరా నిబంధనలకు విరుద్ధంగా ఉండకూడదని రెరా తేల్చి చెప్పింది.

**రెరా తీర్పు సారాంశం** ఈ తీర్పుతో రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో, ముఖ్యంగా కో-ఆపరేటివ్ సొసైటీల వ్యవహారాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందని భావిస్తున్నారు. కొనుగోలుదారుల హక్కులను పరిరక్షించడంలో ఇది ఒక మైలురాయి తీర్పుగా నిలుస్తుంది. సొసైటీలు రెరా నిబంధనలు, రిజిస్టర్డ్ డీడ్‌లకు కట్టుబడి ఉండాలని, లేని పక్షంలో సెక్షన్ 63 కింద చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని రెరా స్పష్టం చేసింది. సొసైటీ ఫిర్యాదుదారుడికి రూ.10 వేలు న్యాయ ఖర్చులను కూడా చెల్లించాలని ఆదేశించింది. ఈ ఆదేశంపై 60 రోజుల్లోగా ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అప్పీలేట్ ట్రిబ్యునల్ లో అప్పీలు చేసుకోవచ్చు.

## సి పి ఐ ఎన్టీఆర్ జిల్లా మహాసభలపై సన్నాహక సమావేశం



**జగ్గయ్యపేట జులై 15 (వార్తప్రభ)**ఆగస్టు 1, 2 తేదీలలో జగ్గయ్యపేటలోని ఎస్ ఎల్ ఎస్ కళ్యాణ మండపంలో జరిగే ఎన్టీఆర్ జిల్లా మహాసభలపై సన్నాహక సమావేశం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షతన జరిగింది. మంగళవారం ఉదయం 11 గంటలకు డిపో సెంటర్ లోని భారత కమ్యూనిస్టు పార్టీ (సి పి ఐ) కార్యాలయం పిల్లల మర్రి భవన్ లో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న దోనేపూడి శంకర్ జిల్లా మహాసభలపై పలు విషయాలను చర్చించారు.ఈ సందర్భంగా పలు కమిటీలను వేసి విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టి 100 సంవత్సరాలు పూర్తి కావస్తున్నందున ఈ జిల్లా మహాసభలు జగ్గయ్యపేటలో చేసుకోవటం ఈ ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. జిల్లా మహాసభల విజయవంతానికి ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని సూచించారు. సిపిఐ పార్టీకి అనుబంధంగా ఉన్న కార్మిక సంఘాలన్నీ కూడా ఈ మహాసభల విజయవంతంలో తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఒకటవ తేదీన జరిగే మహా ప్రదర్శనలో కార్మికులు, కర్షకులు, రైతులు, అభిమానులు, పార్టీ శ్రేయోభిలాషులు వేలాదిగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహాసభలు విజయవంతం చేసేందుకు 16 మంది సభ్యులచే కమిటీని వేశారు. కమిటీ సభ్యులు నిరంతరం మహాసభలు విజయవంతం కోసం శక్తివంచన లేకుండా పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి అంబోజీ శివాజీ, సహాయ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి భోగ్యం నాగులు, షేక్ కరీం,పట్టణ సహాయ కార్యదర్శి మహమ్మద్ అసదుల్లా,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు నీలకంఠం శివప్రసాద్, పట్టణ కమిటీ మహిళా సభ్యులు కుమారి, రాణి, ఆదెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి అండగా ఎమ్మెల్యే సుజనా చౌదరి




**విజయవాడ పశ్చిమ జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సామాజిక సేవలో ముందుండే ఎమ్మెల్యే సుజనా చౌదరి మరోసారి తన ఉదారత చాటుకున్నారు. సుజనా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు , నిరుపేదలకు అనేక రకాలుగా సాయం అందించిన ఆయన ఇప్పుడు పేద విద్యార్థి చదువు కోసం ఆర్థిక సాయం అందించారు.కళాశాల ఫీజు కట్టలేని పరిస్థితుల్లో ఇబ్బంది పడుతున్న పేద విద్యార్థికి ఎమ్మెల్యే సుజనా చౌదరి సుజనా ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. హెచ్ బీ కాలనీ కు చెందిన ఫ్రాన్సిస్ ఏంజెల్ మనోహర్ మణిపూర్ లో ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్నాడు ఆర్థిక పరిస్థితి బాలేక కళాశాల ఫీజు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థి తల్లి కటికల రాణి ఎమ్మెల్యే సుజనా చౌదరి కు తెలియజేయగా సాయం చేస్తానని హామీ ఇచ్చారు. సుజనా ఆదేశాలతో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ రూ 25 వేల ను మంగళవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు విద్యార్థి తల్లి కటికల రాణి కృతజ్ఞతలు తెలిపారు..

## విద్యార్థులు కూర్చునేందుకు పట్టాలు పుట్టినరోజు కానుకగా అందజేసిన పేరూరి



**జగ్గయ్యపేట జులై 15 (వార్తప్రభ)** శ్రీ వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట వారి ఆధ్వర్యంలో పట్టణంలో గెంటేల వెంకట జోగయ్య జిల్లా పరిషత్ బాలుర హైస్కూ ల్ విద్యార్థులు స్కూల్ అసెంబ్లీ, ఇతర కార్యక్రమాల సమయంలో నేలపై కూర్చు నేందుకు వీలుగా మంగళవారం వాసవి సేవా సమితి ఎన్టీఆర్ జిల్లా గౌరవ అధ్యక్షులు, బియ్యం, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు పేరూరి నరసింహా రావు జన్మదిన సందర్భంగా మంగళవారం అందచేశారు. 400 మంది పిల్లలు కూర్చునేందుకు 2 పట్టాలను ( విలువ 8వేలు) హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు పారేపల్లి నాగేశ్వరరావు కు అందజేశారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం వర్తక, వాణిజ్య విభాగం అధ్యక్షులు కొత్తా పురుషోత్తం, జిల్లా వాసవి సేవాసమితి అధ్యక్షులు యన్నాకుల రాంబాబు, ప్రధాన కార్యదర్శి పెనుగొండ రామకృష్ణ కోశాధికారి కంభం పాటి రవీంద్ర, కాకరపర్తి సోమేశ్వరరావు, చౌట రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత పేరూ రిని హైస్కూల్ హెచ్ఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థు లు సత్కరిం చారు.

## ఈసారైనా వీరాబత్తిన సుధా, ఓగిరాల శ్రీకాంత్ కు టిడిపిలో పదవులు దక్కేనా?

***తమ నాయకులను పదవులు వస్తాయని ఎదురు చూస్తున్న నియోజకవర్గ దళిత ప్రజలు.***



**: కైకలూరు జులై 15 (వార్తా ప్రభ)**కైకలూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అభ్యర్థిగా పోటీ చేస్తున్న దళితులు కి తెలుగుదేశం పార్టీ ఈసారి అవకాశం ఇస్తుందా? ప్రధాన కార్యదర్శి అభ్యర్థిగా సుమారు ఐదుగురు పోటీలో ఉంటారని తెలుస్తుంది.దానిలో ఇద్దరు దళితులు కూడా పోటీ చేస్తున్నారు. ఒకరు వీరబత్తిన సుధా, ఇంకొకరు ఓగిరాల శ్రీకాంత్ తెలుగుదేశం పార్టీ ఎస్సీ దళితులకి పార్టీలో అవకాశం కల్పిస్తే, పార్టీ కొరకు ఇంకా మంచి సేవలు చేయడానికి అవకాశం ఉంటుందని దళిత పార్టీ నాయకులు అంటున్నారు. అయితే టిడిపి పార్టీ క్యాడర్ ఎవరికి అనుకూలంగా ఉండే అవకాశాలు ఉన్నాయో త్వరలో తెలుస్తుంది. తెలుగుదేశం పార్టీ వీర విధేయుడుగా ఉంటూ, పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న, వారిలో టిడిపి నాయకులు వీరా బత్తిన సుధా చెప్పుకోదగిన వ్యక్తి ఎంతోకాలంగా తెలుగుదేశం పార్టీలో ఉంటూ,తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడుతున్న నాయకుల్లో ఒకరు,పార్టీ ఏ కార్యక్రమం నిర్వహించిన పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమం అయినా ముందుండే వ్యక్తి,పార్టీలో పదవి ఉన్నా లేకపోయినా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని,సోషల్ మీడియాలో మంచి యాక్టివ్ గా ఉండే నాయకులు వీరా బత్తిన సుధా పార్టీ పదవి ఆశిస్తున్న వారిలో ఉన్నారు. అదేవిధంగా భుజబలపట్నం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త తెలుగుదేశం పార్టీ వీర విధేయుడు, తెలుగుదేశం పార్టీ కోసం శక్తి వంచన లేకుండా పనిచేసే వ్యక్తి ఓగిరాల శ్రీకాంత్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా పార్టీకి అవసరమైన ప్రతిసారి కూడా తన శక్తికి మించి పని చేసిన సందర్భాలు చాలానే ఉన్నాయి.గత ఎన్నికల్లో ఆ గ్రామం నుంచి కనీసం సర్పంచ్ అభ్యర్థి కూడా లేకపోతే ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న తన భార్యను ఉద్యోగానికి రాజీనామా చేయించి, మరీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయించారు.ఇలా పార్టీకి తన వంతు సహాయం అందిస్తూ, గ్రామంలో మరియు మండలంలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అనేక కార్యక్రమంలో పాల్గొంటూ, తెలుగుదేశం పార్టీలో మంచి ఉత్సాహంతో పని చేస్తున్న దళిత నాయకుడు ఓగిరాల శ్రీకాంత్. అయితే త్వరలో స్థానిక సంస్థల మరియు పంచాయతీ ఎన్నికలు రానున్నాయి.ఇలాంటి పరిస్థితులలో తెలుగుదేశం పార్టీ దళితుల ను దూరం చేసుకుంటుందా? లేకపోతే పార్టీలో దళితులకు సముచిత స్థానం ఇస్తుందా? అనేది వేచి చూడాలి. అయితే నియోజకవర్గంలోని దళితులు తమ దళిత నాయకులకు పార్టీ మంచి పదవి ఇవ్వాలని కోరుతున్నారు.దళిత నాయకులకు పదవులు ఇచ్చి గుర్తింపు ఇవ్వాలని, నియోజకవర్గంలోని ప్రజలందరూ కూడా ఎదురుచూస్తున్నారు.

## జాతీయ మహాసభ కు బిసి లు తరలిరండి

***జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పెరుమాళ్ళ పద్మజ యాదవ్ మరియు జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి శ్యామ సుందరరావు పిలుపు***

**గూడూరు,జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆద్వర్యం లో ఈనెల 17 వ తేదీ విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రం లో నిర్వహించబోయే జాతీయ బీసీ మహా సభకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ లు తరలిరావాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పెరుమాళ్ళ పద్మజ యాదవ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మయూరి శ్యామ్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ లకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని,స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా రిజర్వేషన్ల లో ఓబీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని, కేంద్రం లో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీ లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని,విద్యా ఉద్యోగాలలో మేము ఎంతో మాకు అంత రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణన లో కులగణన చేపట్టి బీసీ జనాభా తేల్చాలని అన్నారు.జాతీయ మహాసభ కార్యక్రమానికి బిసి ప్రముఖులు కేంద్ర మంత్రివర్యులు శ్రీ కె.రామ్మోహన్ నాయుడు గారు, నేషనల్ బిసి కమీషన్ చైర్మెన్ శ్రీ హన్సరాజ్ గంగారాం అహీర్ గారు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గారు, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పి.వి.యన్ మాధవ్ గారు, రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు , రాష్ట్ర గనులు మరియు ఎక్సైజ్ శాఖా మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర గారు, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు, రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు శ్రీ కోలుసు పార్థసారథి యాదవ్ గారు, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి యస్ సవిత గారు, రాష్ట్ర యమ్.యస్.యమ్.ఇ శాఖ మాత్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారు, రాజ్య సభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు యాదవ్ గారు ,జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు లాకా వెంగళరావు గార మరియు బిసి నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. కావున ఈకార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బిసి నాయకులు విచ్చేసి జయప్రదం చేయాలని పెరుమాళ్ళ పద్మజ యాదవ్ మరియు మయూరి శ్యామ్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు....

## బోనం ఎత్తిన ఉస్మానియా యూనివర్సిటీ

***ఆల్ బ్యాక్వర్డ్ క్యాస్ట్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పణ***
***ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టీ చిరంజీవిలు ఐఏఎస్ రిటైర్డ్***



**హైదరాబాద్, జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మంగళవారం సాయంత్రం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో అన్ని వెనుకబడిన కులాల జేఏసీ అధ్యక్షులు నూకల మధు యాదవ్ మరియు యూనివర్సిటీ బీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బోనాలు ఘనంగా నిర్వహించారు ఆర్ట్స్ కళాశాల నుండి యూనివర్సిటీలోని ఎల్లమ్మ దేవాలయం వరకు బోనాలతో ర్యాలీ నిర్వహించి పెద్ద ఎత్తున బోనాలను ఎల్లమ్మ తల్లికి సమర్పించారు. ఈ కార్యక్రమానికి బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి చిరంజీవులు ఐఏఎస్ రిటైర్డ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లతో పాటు అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించిన విద్యా ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వంతో ఆమోదింప చేసుకోవడానికి ఎలాంటి ప్రయత్నం చేయట్లేదని ఈ సందర్భంగా తెలిపారు.కాంగ్రెస్ పార్టీ గానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గానీ బీసీలకు ఇచ్చిన హామీలపై చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి తేవడం లేదని అందువలన త్వరలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల విద్యార్థులతో పాటు బీసీ సంఘాలతో పాటు రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులతో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళి 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదింప చేసుకోవడానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి మోడీని కలుస్తామని తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని బీసీ ప్రొఫెసర్ రామ్ శపడ్ భినవేని, పరంధాములు, నిరుద్యోగ జేఏసీ అధ్యక్షులు పాలకూరి అశోక్ గౌడ్, బీసీఐఎఫ్ కోర్ కమిటీ సభ్యులు కె వి గౌడ్, చెన్న శ్రీకాంత్, అవ్వారు వేణు, కొండల గౌడ్ లతోపాటు ఆల్ బ్యాక్వర్డ్ క్యాస్ట్స్ జేఏసీ విద్యార్థుల, భారీ అశోక్ యాదవ్, అభి, అశ్వాన్, శ్రీధర్, శివ, శ్రీకాంత్, రమేష్ యాదవ్, ఎరమాద వెంకన్న, మధు, ప్రముఖ రచయిత దాసోజు లలిత, యూనివర్సిటీ విద్యార్థినీలు శ్వేత, స్వప్న, శృతి, రోజా నేత హరిత ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మళ్ళీ సీఎం కావాలంటూ వైసిపి మహిళా నేతల ఆధ్వర్యంలో అమ్మవారికి సారె



**కాకినాడ.:జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి జరగాలంటే మళ్ళీ జగనే సీఎం కావాలని వైసిపి మహిళ విభాగం ఆధ్వర్యంలో విజయవాడ కనకదుర్గ అమ్మవారికి సారె అందించి పూజలు నిర్వహించినట్లు వైసిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఇప్పటికే పేద ప్రజలు ఒక ఏడాది వారికి అందాల్సిన సంక్షేమ ఫలాలన్నింటినీ కోల్పోయారని రాష్ట్రాన్ని రాష్ట్ర ఖజానాను తాకట్టుపెట్టి అప్పుల ఆంధ్రగా మార్చేసారని పాలన చేతకాక ప్రతిపక్ష నేతలపై ప్రత్యక్ష దాడులకు దిగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని దానికి ఉదాహరణగా ఇటీవల కృష్ణాజిల్లాలో జడ్పీ చైర్మన్ ఉప్పల హారిక పై జరిగిన దాడి నిదర్శనం అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీలో ఉన్న మహిళలే మహిళలుగా కనిపిస్తున్నారని వారికి రక్షణ కల్పించేందుకే ప్రభుత్వం పని చేస్తుందని మిగతా పార్టీల్లో ఉన్న మహిళలను నివేదించేందుకు ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగిస్తుందని ఆమె విమర్శించారు. రాష్ట్రంలో పేదలకు మహిళలకు యువతకు బాల బాలికలకు రక్షణ కరువైందని ఈ కీచక పాలన పోవాలంటే మళ్ళీ జగనన్న అధికారంలోనికి రావాలని ఆమె అన్నారు. ఈ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని అభివృద్ధిని విస్మరించి పెత్తందారులకు పట్టం కట్టే ప్రభుత్వమని అన్నారు.అందుకే పేదలకు మహిళలకు రక్షణ కల్పించాలని విజయవాడలోని కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లి రాష్ట్రంలోని వైసిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి సారెను సమర్పించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షులు వరుదు కళ్యాణి వివిధ జిల్లాల నుండి వచ్చిన మహిళ ప్రజా ప్రతినిధులు మహిళా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## అనుమతి లేని పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

***అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ రవికుమార్***





**చేజర్ల జూలై 15 (వార్తాప్రభ)** మండలంలోని ఆదూరుపల్లి పంచాయతీలో ఫర్టిలైజర్ షాపులను మంగళవారం కమీషనరేట్ ఆఫీస్ నుండి అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ సి హెచ్ రవి కుమార్ మరియు విజిలెన్స్ అధికారి సిఐ రఘువరావు మార్కుఫెడ్ ఆగ్రో సర్వీస్ ఫర్టిలైజర్ షాపులను తనిఖీలు చేసారు.ఈ తనిఖీ లో భాగంగా పురుగు మందులకి సరియైన ప్రిన్సిపాల్ సర్టిఫికెట్ లేనందున 4 లక్షలు విలువ గల పురుగు మందులకు స్టాప్ సేల్స్ ఇవ్వడం జరిగింది.అదే విధంగా అనుమతిలేని ఎరువులు పురుగుమందులు విక్రయి స్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు లకు నాణ్యమైన ఎరువులు పురుగు మందులు ఇవ్వాలని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ నర్సోజిరావు శివనాయక్ ఏఓ హిమ బిందు పాల్గొన్నారు.

## చెవిలో పూలతో 3వ రోజు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల నిరసన



**ఇబ్రహీంపట్నం, జూలై 15(వార్తా ప్రభ ప్రతినిధి):** జీతాల పెంపు, కనీస వేతనం 26 వేలు అమలు, సంక్షేమ పథకాల అమలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, రిటైర్మెంట్ వయసు 62 సం" పెంపు కై , హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ కై జరిగే ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె మూడో రోజు చేరింది. మూడోరోజు వినూత్న రీతిలో చెవిలో పువ్వులతో నిరసన తెలిపారు. వాటర్ సప్లై అగిన, పట్టణంలో వీధి లైట్లు వెలగకపోయిన, వాటర్ పైప్ లైన్లు రిపేర్లు ఉన్న ప్రజల ఇబ్బందులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన జీతాల పెంపు ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ మేస్త్రి యం వాసు, వి శ్రీను, కరెంట్ శ్రీను, నోజు , డోమినిక్ రాజు, అప్పలరాజు, సుబ్బారావు, జోజి , విజయ్ కుమార్, దుర్గారావు, శివరామకృష్ణ, తిరుపతి రావు, రాజేష్ , క్రాంతి, లక్ష్మీ నారాయణ, లక్ష్మణ్, రమ , ఆర్ శ్రీను, హనుమంత్ , వెంకయ్య, ప్రకాష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రణామం' కవి సమ్మేళనం గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్



**విజయవాడ పశ్చిమ జూలై 15 :,(వార్తా ప్రభ ప్రతినిధి)**మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ ఆధ్వర్యంలో జులై 20న బందరురోడ్డులో గల అంబేద్కర్ స్మృతివనం ఆవరణలో జరుగనున్న 'ప్రణామం' కవి సమ్మేళనం గోడపత్రికను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మంగళవారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. సమాజం కోసం నిరంతరం శ్రమిస్తూ ఒక తపస్సుతో కవిత్వం రాస్తున్న కవుల సమ్మేళనానికి నేను తప్పకుండా వచ్చి, కార్యక్రమాన్ని ప్రారంభిస్తానని, నిర్వాహకులుగా మీరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మల్లెతీగ బృందానికి సూచించారు. విజయవాడ నగరం నడిబొడ్డున అంబేద్కర్ స్మృతివనం ఆవరణలో డాక్టర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం పాదాల చెంతన, రోజంతా జరుగనున్న ఈ కవి సమ్మేళనాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ప్రారంభిస్తారని, వివిధ ప్రాంతాలకు చెందిన కవులు పాల్గొని భాష, సామాజిక స్పృహ, దేశభక్తి, ప్రపంచశాంతి, పర్యావరణం అంశాలపై తమ కవితల్ని వినిపించవచ్చని మల్లెతీగ అధ్యక్షుడు కలిమిశ్రీ తెలిపారు. పాల్గొన్న కవులందరికీ ప్రశంసాపత్రం, బుక్ ఆఫ్ భారత్ రికార్డ్స్ చిరు జ్ఞాపికతో సత్కారం వుంటుందని, మధ్యాహ్నం భోజన ఏర్పాటు, అంబేద్కర్ స్మృతివనం పార్కు సందర్శన టికెట్స్ కూడా అందజేస్తామని మల్లెతీగ ఉపాధ్యక్షుడు చొప్పా రాఘవేంద్రశేఖర్ తెలిపారు. పూర్తి వివరాలకు 92464 15150 నెంబరులో సంప్రదించవచ్చు.

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా ముగిసిన కోయిల ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల, జూలై 15 :,(వార్తా ప్రభ ప్రతినిధి** శ్రీవారి ఆలయం శాస్త్రోక్తంగా కోయిల ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిచాం. రేపు శ్రీవారి ఆలయంలో అణివార అస్థానం పర్వదినం సందర్భముగా, ఇవాళ శ్రీవారి ఆలయాన్ని శుద్ధి చేశామని టిటిడి ఈఓ శ్యామల రావు అన్ఆరు. సంవత్సరానికి నాలుగు సార్లు కోయిల్ ఆల్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, శ్రీవారి బ్రహ్మోత్సవాలు, ఆణివార ఆస్థానం అలాగే వైకుంఠ ఏకాదశి ముందు వచ్చే మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించడం అనవాయితి.

## మత్స్య సంపద అభివృద్ధి చెయ్యడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం- శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జూలై 15 (వార్తప్రభ)**విజయవాడ కలెక్టరేట్ లో మత్స్య శాఖ అవగాహన కార్యక్రమం సందర్భంగా సంబంధిత శాఖ వారు ఏర్పాటు చేసిన స్టాల్ ను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరాష్ట్రంలోని మత్స్యకారుల ఆర్థిక స్థితి మెరుగుపర్చడం, మత్స్య సంపద అభివృద్ధి చెయ్యడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మత్స్యకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు అందజేస్తూ వారిని ఆత్మనిర్భరులుగా తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతోంది. జిల్లాలో చేపలు, రొయ్యల ఉత్పత్తి పెంచడానికి మత్స్యశాఖ అధికారులు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం" అని పేర్కొన్నారు.మత్స్యకారుల సమస్యలను పరిష్కరించడం, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం కూడా మా బాధ్యత. ఈ స్టాల్ల ద్వారా ప్రజలకు మత్స్యసంపదపై, పరిశ్రమ అవకాశాలపై అవగాహన పెరగడం ఎంతో ఉపయుక్తం అని తాతయ్య అన్నారు.ఈ కార్యక్రమం లో మత్స్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీటీపీఎస్ లో గ్రీన్ ట్రిబ్యునల్ తనిఖీలు

**- గోప్యంగా ఉంచిన అధికారులు**



**ఇబ్రహీంపట్నం, జూలై 15 (వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక ఎన్టీటీపీఎస్ లో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ అడిషనల్ డైరెక్టర్ మురళీకృష్ణ నేతృత్వంలో మంగళవారం తనిఖీలు చేశారు. ఎన్టీటీపీఎస్ కాలుష్యాన్ని నియంత్రించాలని గతంలో పోరాట సమితి పెద్ద ఎత్తున పోరాటం చేసింది. దీనిపై గ్రీన్ ట్రిబ్యునల్ స్పందించింది. ప్లాంట్ లోని పలు లొకేషన్లను పరిశీలించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ప్రతినిధుల తనిఖీలపై ఎన్టీటీపీఎస్ యాజమాన్యం గోప్యత పాటించింది. కనీసం మీడియాకు, ప్రజా సంఘాలకు, పోరాట సమితికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తనిఖీలు నిర్వహించడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్ లో తూతూమంత్రంగా తనిఖీలు చేసి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అధికారులను మేనేజ్ చేయడం కోసమే ఎవరికీ సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఉంచారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై ఎన్టీటీపీఎస్ అధికారులను ఆంధ్రప్రభ వివరణ కోరగా ఒకరిపై ఒకరు చెప్పుకోవడం గమనార్హం.

## జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ పి4 సమీక్ష సమావేశంలో ఎమ్మెల్స వెంకటరమణ.

**కైకలూరు నియోజకవర్గం మంత్రికి వివరించిన ఎమ్మెల్సీ.**



**కైకలూరు జూలై 15 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం ఆయన సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్, పీ4 సమీక్ష సమావేశంలో భాగంగా ఈరోజు ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ఏలూరు కలెక్టరేట్ లోని గౌతమి హాల్ నందు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో ప్రభుత్వం తీసుకున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు పై చర్చ జరిగింది.ముఖ్యంగా గ్రామాలలో పేదరిక నిర్మూలించడం కోసం ప్రవేశపెట్టిన పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్షిప్ కార్యక్రమం పైన విస్తృతంగా చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా, కైకలూరు శాసనమండలి సభ్యుడు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ, కైకలూరు నియోజకవర్గం లో సమస్యలపై జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ కి వివరించారు. కైకలూరు పంచాయతీలో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉన్న సందర్భంగా పాడైపోయిన ఫిల్టర్ బెడ్లు గత నాలుగు సంవత్సరాల నుండి రిపేరుకు నోచుకోలేదని, అందువలన కైకలూరు గ్రామ ప్రజలు అపరిశుభ్రమైన నీరు త్రాగుట వలన వివిధ రకాలైన అంటూ వ్యాధులు ప్రబలుతున్నాయని తక్షణమే పాడైపోయిన ఫిల్టర్ బెడ్ లను రిపేర్ చేయించవలసిందిగా మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు.కొల్లేరు ప్రాంతంలో ప్రజలు పనుల కోసం సుదూర ప్రాంతాలకు వలస వెళ్లవలసిన వస్తుంది.కాబట్టి కొల్లేరు లో ఉన్న ప్రధాన డ్రైన్లు ఉపాధి హామీ పథకం కింద పనులు చేయుటకు ఏలూరు కలెక్టర్ వారికి ఆదేశాలు జారీ చేయవలసిందిగా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.నియోజకవర్గంలో ఎక్కువగా ప్రజలు ఆక్వా రంగంపై ఆధారపడి ఉన్నారు కాబట్టి ఇక్కడ ప్రజలు విద్యుత్ సమస్యలతో తరచూ ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి నాణ్యమైన విద్యుత్తు నియోజకవర్గంలో అందించవలసిందిగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు.

## జగ్గయ్యపేటకు తాగునీటి అభివృద్ధికి రూ. 11.27 కోట్ల ప్రత్యేక గ్రాంట్

**ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



**జగ్గయ్యపేట జూలై 15 (వార్తప్రభ)** మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయడం కోసం అమృత్ 2.0 స్కీమ్ కింద రూ.11.27 కోట్లు ప్రత్యేక గ్రాంట్ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన విషయాన్ని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మీడియా సమావేశ ంలో వెల్లడించారు. ప్రస్తుతం జగ్గయ్యపేటకు కృష్ణా నదీ నుండి రోజుకు 6 నుండి 7 ఎంఎల్డీ ముడి నీటిని అందిస్తున్నామని, ఈ కొత్త ప్రాజెక్ట్ ద్వారా రోజుకు 12 ఎంఎల్డీ వరకు నీటిని తీసుకురావడానికి ఏర్పాట్లు జరుగనున్నాయని తెలిపారు.ఈ ప్రాజెక్టులో భాగంగా 500 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను కొత్తగా ఏర్పాటు చేస్తారని,కొత్త పంప్ హౌస్ నిర్మించనున్నారని, 1000 కే.ల్ సామర్థ్యం గల కొత్త ఎలివేటెడ్ వాటర్ ట్యాంక్ నిర్మించనున్నారని. గత 40 సంవత్సరాలుగా ఉన్న పాత పైపులైన్లను పూర్తిగా తీసివేసి, వాటి స్థానంలో కొత్త పైపులైన్లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.ప్రత్యేకంగా టిడ్కో గృహాల విస్తరణ ప్రాంతం మరియు ఎల్ పి 1 లేఅవుట్ వరకు తాగునీటి పైపులైన్లను విస్తరించనున్నారని.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, మరియు మున్సిపల్ మంత్రివర్యులు నారాయణ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ నిధులు జగ్గయ్యపేట ప్రజలకు విశ్వసనీయమైన మరియు నిరంతర తాగునీటి సరఫరా అందించడానికి ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలియజేశారు.%ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు , మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, గొట్టె నాగరాజు, పేరం సైదేశ్వరరావు మరియు నాయకులు మారేపల్లి శౌరి, కర్ల జోజి, గింజుపల్లి కృష్ణ, కాటగాని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలు ఏకతాటిపైకి రావాలి



**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**శేరిలింగంపల్లి,జూలై 15 (వార్తాప్రభ):**కులమతాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగుతేనే రాజకీయ మనుగడ సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.మున్నూరు కాపులకు రాజకీయ పార్టీల తరహాలో ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించడం శుభ పరిణామనీ అన్నారు.బడుగు బలహీన వర్గాలు ఏకతాటిపై రావాల్సిన అవసరం ఉందని అన్నారు.చందానగర్ లోని సుప్రజ గార్డెన్స్ లో మంగళవారం మున్నూరు కాపు లకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతుల సదస్సుకు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూడా ఇలాంటి శిక్షణా తరగతులను నిర్వహించామని అన్నారు.మున్నూరు కాపుల నాయకత్వం గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు.ఆత్మ గౌరవ భవనం కోసం గత ప్రభుత్వం మంజూరు చేసిన ఐదు కోట్ల రూపాయలు తిరిగి మున్నూరు కాపు భవనం నిర్మాణం కోసం మంజూరు అయ్యేలా కృషి చేస్తానని,అదే విధంగా అందులో మున్నూరు కాపులు పేరు చివరన పటేల్ అని వచ్చేలా గెజిట్ లో నమోదు అయ్యేలా కృషి చేస్తానని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు.మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపుల సంక్షేమం కోసం సంఘ నిర్మాణం కార్యక్రమం ఉంటుందని అన్నారు. వామపక్షాలు తదితర పార్టీల తరహాలో మున్నూరు కాపులకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించడం మున్నూరు కాపు సంఘానికే గర్వకారణం అని అన్నారు.టిఎస్సీ పిసి మాజీ సభ్యులు విటల్,జలమండలి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వి.ప్రకాష్,రౌతు కనకయ్య, మున్నూరు కాపుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ ససాలా ఓరియంటేషన్ శిక్షణా తరగతులలో వివిధ అంశాలపై బోధించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్,అపెక్స్ కమిటీ సభ్యులు మీసాల చంద్రయ్య, తూడి ప్రవీణ్,సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లు డాక్టర్ బుక్క వేణుగోపాల్,డాక్టర్ జెఎన్ వెంకట్,చల్లా హరిశంకర్, మహిళా వింగ్ ప్రెసిడెంట్ బండి పద్మ, కోశాధికారి సత్యనారాయణ ప్రసంగించగా, ఉపాధ్యక్షులు వాసాల వెంకటేశ్వర్లులు రాష్ట్రంలోని నియోజ కవర్గ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ పరాభవ నామ సంవత్సర పండగలను ఖరారు చేసిన తెలంగాణా విద్వత్సభ



**హైదరాబాద్, జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)::** రాబోయే పరాభవ నామ సంవత్సరంలో ( 2026 -2027 ) వచ్చే పండగల జాబితాను తెలంగాణా విద్వత్సభ నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు కు అందచేసింది. పండగల విషయాల్లో ఏవిధమైన సంశయాలు, సందేహాలు లేకుండా ఉండేందుకై గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణా విద్వత్సభ ఆధ్వర్యంలో సిద్ధాంతులందరూ ప్రతి సంవత్సరం చర్చించి పండగల తేదీలను నిర్ణయించి ప్రభుత్వానికి సమర్పిస్తున్నారు. ఇదేవిధంగా రాబోయే పరాభవ నామ సంవత్సర పండగలను దాదాపు వందమంది సిద్ధాంతులు జూలై 13 న పుష్పగిరి జగద్గురు సంస్థానంలో నిర్వహించిన విద్వత్సభ సమావేశంలో ఖరారు చేశారు. ఈ పండగల జాబితాను తెలంగాణా విద్వత్సభ కార్యదర్శి దివ్యజ్ఞాన సిద్ధాంతి ఆధ్వర్యంలో కోశాదికారి ఎం. వెంకటరమణ శర్మ, సంయుక్త కార్యదర్శి కమలాకర శర్మ, సమన్వయకర్త భీం సేన్ మూర్తి, బ్రాహ్మణ్ ఎక్సలెన్స్ సెంటర్ చైర్మన్ విజయ్ ఒద్దిరాజు లు సి.ఎస్. రామకృష్ణ రావు కు అందచేశారు.

## కాలనీలలో ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తా

**శాసనసభ్యులు అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,జులై 15 (వార్తాప్రభ):** హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ని వివేకానంద నగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది. దీనిపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగినది.ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు మాట్లాడుతూ తమరి ఆధ్వర్యంలో తమకు సాయి నగర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించినందుకు చాలా సంతోషంగా ఉంది.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని డబుల్ బెడ్ రూమ్ వాసులు తెలియచేసారు.అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంనకు ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని,విధి దీపాలు ఏర్పాటు చేయాలని,సీసీ రోడ్డు ను వేయాలని,మంచి నీటి బోరు ఒకటి వేయించాలని పిఏసి చైర్మన్ గాంధీ ని వినతి పత్రం ద్వారా కోరడం జరిగినది.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో పర్యటిస్తానని, చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని, కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. అన్ని రకాల మౌలిక వసతులు కలిపిస్తామని,అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,డ్రైనేజి వ్యవస్థను,మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుదేశ్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ శ్రవణ్ కుమార్,జనరల్ సెక్రటరీ చంద్రయ్య,జాయింట్ సెక్రటరీ సక్రూ,ట్రెజరర్ నర్సింహ రెడ్డి, అడ్వైజర్లు శ్యామ్,నర్సింలు, ఎక్జిక్యూటివ్ మెంబర్లు కూర్మయ్య,మహేందర్, సాయిరాం,సూర్య, మెంబర్స్,శ్రీను,అర్జున్,దుర్గయ్యా,నికరణ, శంకర్,సాయి కుమార్,నవీన్, రాజు,యేసు,మోజేశ్, జైపాల్,సునీల్,రాములు,క్రాంతి, అభిలాష్,ఆనంద్,సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల నడుమ గోరింటాకు వేడుకలు!!

**గోరింటాకు ఆధ్యాత్మికం, ఆచారం, సాంప్రదాయం**
**మహిళా సంక్షేమానికి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ పెద్దపీట**
**కాంగ్రెస్ మహిళా నేత మనాలి ఠాకూర్**





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 15 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆనందోత్సాహాల నడుమ గోరింటాకు వేడుకలు మంగళవారం ఎన్టిపిసి, కృష్ణానగర్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు మహిళలు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మహిళా నేత మనాలి ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలకు వన్నె తెచ్చారు. తాను గోరింటాకు పెట్టుకోవడమే కాకుండా మహిళలందరికీ గోరింటాకు పెట్టి ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.....గోరింటాకు ఉత్సవం అనాదిగా వస్తున్న ఆచారం అని, వర్షాకాలంలో మహిళలు వివిధ ఇన్ఫెక్షన్ లకు గురికాకుండా ఉండేందుకు ఆరోగ్యపరంగా గోరింటాకు ఎంతో పనిచేస్తుందని తెలిపారు. సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాడమాసం గోరింటాకు వేడుక ప్రతి మహిళ సెలబ్రేట్ చేసుకోవడం సంతోషకరమని అన్నారు. మహిళా సంక్షేమానికి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ పెద్దపీట వేస్తున్నారని, ఏ మహిళకైనా సమస్యలు ఉన్నట్లయితే నేరుగా తనను సంప్రదించవచ్చని వారి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## రైతన్నల శ్రేయస్సు ముఖ్యం!!

***తెలంగాణకు సరిపడా ఎరువులు సరఫరా చేయండి***
***రామగుండం ఎరువుల కర్మాగారం సామర్థ్యం పెంచండి***
***ఏ రైతుకు యూరియా కొరత రాకుండా చూసే బాధ్యత నాదే***
***పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ***



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 15 (వార్తాప్రభ ప్రతినిధి)**రైతన్నల శ్రేయస్సు ముఖ్యం అని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఈ మేరకు మంగళవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో కేంద్ర ఎరువుల శాఖ కార్యదర్శి రజత్ మిశ్రాను ఎంపీ వంశీకృష్ణ కలిశారు. తెలంగాణకు సరిపడా ఎరువులను కేటాయించాలని కోరుతూ విజ్ఞప్తి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ...... రామగుండం ఎరువుల కర్మాగారం సామర్థ్యం పెంచండి అని కోరినట్లు అలాగే ఈ సీజన్లో తెలంగాణకి 2.7 మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా చేయాలని రిక్వెస్ట్ చేసినట్లు తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన ఏ రైతుకు యూరియా కొరత రాకుండా చూసే బాధ్యత నాదే అని స్పష్టం చేశారు. ప్రాంతీయ భేదం, చిన్న చూపు అనే తేడా లేకుండా రైతు కోణంలో ఆలోచన చేసి పంట నష్టం జరగకుండా సరిపడా ఎరువులను సరఫరా చేయని పక్షంలో ఎలాంటి ఆందోళనకరమైన కార్యక్రమాలు చేయడానికి అయినా తాను సిద్ధంగా ఉంటానని అన్నారు.

## తెలుగు కళలను , తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది

**నేటి యువతకు తెలుగు భాష గొప్పతనం తెలియజేయాలి**
**తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**హైదరాబాద్, జూలై 15 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నాంపల్లి తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణములోని డా. నందమూరి తారకరామారావు కళ మందిరంలో సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం -2023 ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై , 12 మంది పురస్కార గ్రహితలకు పురస్కారాలను ప్రదానోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " తెలుగు కళలను , తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నేటి యువతకు తెలుగు భాష గొప్పతనం వారి తల్లిదండ్రులు తెలియజేయడం లేదన్నారు. కేవలం సంపాదనే ధ్యేయంగా తమ పిల్లలను ఆ దిశగా నడిపిస్తున్నారని ఆయన చెప్పారు. అంతరించిపోతున్న కళలను ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ బలరాం , సిఎండి ,సింగరేణి కాలరీస్ , ఆచార్య వెలుదండ నిత్యానంద రావు , ఉపాధ్యక్షులు , సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం , కోట్ల హనుమంతరావు ,రిజిస్టర్ , తదితరులు పాల్గొన్నారు.

## దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు : యార్లగడ్డ

**ప్రతి ఇంటికి సగర్వంగా తల ఎత్తుకొని వెళ్లండి... కార్యకర్తలకు ఎమ్మెల్యే యార్లగడ్డ పిలుపు**



**ఉంగుటూరు : జులై 15 (వార్తప్రభ)** ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఉంగుటూరు మండలం ఓంద్రంపాడు, లంకపల్లి, ముక్కపాడు గ్రామాల్లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పర్యటించిన యార్లగడ్డ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ప్రజల విజ్ఞప్తులు స్వీకరించి వాటిని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముక్కపాడు గ్రామములో రూ.12 లక్షల ఖర్చుతో చల్లగుళ్ల సత్యనారాయణ స్థలం నుండి గ్రామ సచివాలయం వరకు, మేకల సీతమ్మ ఇంటి నుండి మేకల వెంకటేశ్వరరావు ఇంటి వరకు నిర్మించిన సీసీ రోడ్లను యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చామని ఈ పథకాన్ని ఇప్పటికీ అమలు చేసినట్లు చెప్పారు. ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నట్లు వివరించారు. మహిళా అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని డ్వాక్రా మహిళలకు 13 శాతం ఉన్న వడ్డీని 11 శాతాన్ని తగ్గించి రూ. 28 వేలకోట్లు లింకేజీ రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తూ ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

# ట్రాఫిక్ చక్ర బంధం లో పెనుగంచిప్రోలు



**పెనుగంచిప్రోలు,జూలై 15 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారీ ఆలయానికి,నిత్యం భక్తులు, పలు వాహనాలలో వస్తుంటారు. ఆదివారం, శుక్రవారం, వేల సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శంచు కుంటున్నారు, వీరు వేల సంఖ్య లో పలు వాహాలు లో రావడం తో దేవస్థానం వారు ఈ వానాల కు సరి హై న పార్కింగ్ కు స్థలం చూపెలేకపోవడం తో దేవస్థానం వద్ద నుండి పోలీస్ స్టేషన్ వరకు, చెరువు కట్టవద్ద నుండి పోలీస్ స్టేషన్ వరకు, కాజ్ వే మీద నుండి పోలీస్ స్టేషన్ వరకు, సత్రం సెంటర్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ఆదివారం ట్రాఫిక్ నిలిచి పోవడం తో పోలీస్ సిబ్బందితో పాటు ట్రాఫిక్ నియంత్రణలో స్థానిక ఎస్ ఐ. అర్జున్ కూడ పాల్గొన్నారు,ఆదివారం కావడం తో ట్రాఫిక్ చక్ర బంధం లో పెనుగంచిప్రోలు గ్రామం సతమత మైనది పెనుగంచిప్రోలు గ్రామ ప్రజలు వచ్చిన భక్తులు చాల ఇబందులు ఎదుర్కొన్నారు, ప్రభుత్వం అధికారులు ఇప్పటి కయినా ఆదివారం, శుక్రవారం, వ్యాపారు లు గురించి అలోచించకుండా ఒన్ వే ఏర్పాట్లు చేస్తే ఈ ట్రాఫిక్ సమస్య నుండి కొంత ఉపచామనంకలుగుతుంది అన్ని గ్రామ ప్రజలు, భక్తులు కోరుకుంటున్నారు..

# 17న ఉపతపాలా కార్యాలయ భవన ప్రారంభోత్సవం

**కాకినాడ,జూలై 15 (వార్తాప్రభ) :** ఈ నెల 17వ తేదీ గురువారం పెద్దాపురం మున్సిపల్ సెంటర్ వద్ద ఉప తపాలా కార్యాలయ ప్రారంభోత్సవం నిర్వహిస్తున్నట్టు కాకినాడ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర సమాచార, గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వర్చువల్ గా ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తారని అన్నారు. గౌరవ అతిథులుగా జిల్లా ఇంచార్జి మంత్రి పొంగూరు నారాయణ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీలు నాగబాబు, కర్రి పద్మశ్రీ , పెద్దాపురం మున్సిపల్ చైర్మన్ బి. తులసి మంగతాయారు, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, చీఫ్ పోస్టు మాస్టారు జనరల్, బి.పి. శ్రీదేవి, ఐ పీ వో డి.ఎస్.వి. ఆర్.మూర్తి, జిల్లా కలెక్టరు షణ్మోహన్ తదితరులు హాజరు కానున్నారు.

# ప్రమాదవశాత్తు జారి పడి ఓవ్యక్తి మృతి



**గన్నవరం, జూలై 15 (వార్తాప్రభ) :** మండలపరిదిలోని గొల్లనపల్లి గ్రామానికి చెందిన రామ్ లక్షమన్ కర్రె (35సం ) సోమవారం ఉదయం వీరపనేనిగూడెం ఇండ్రస్టియల్ ఏరియాలో గల ఓ ప్రవేటు కంపెనీ సంస్థ నందు వర్క్ చేసేందుకు రోజువారి పనికి వెళ్ళి సుమారు 35అడుగుల ఎత్తునుంచి ప్రమాదవశాత్తు జారి పడ్డారు. ఆ వ్యక్తి వెంటనే అంబులెన్స్ లో పిన్నమనేని ఆసుపత్రి కి తరలింపు. అప్పటికే మృతి చెందినట్లుగా గుర్తించిన వైద్యులు. ఆత్కూరు పోలీసులకు సమాచారం అందడంతో కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు సమాచారం. పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలింపు.మృతి చెందిన వ్యక్తి కి ఇద్దరు పిల్లలు, బార్య ఉన్నారు. మా కుటుంబానికి న్యాయం ఎలా..? ఆ కాంట్రాక్టర్స్. యాజమాన్యం ఎక్కడ అంటూ కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉన్నారు.నిన్న ఉదయం జరిగిన ఈ మరణ విషయం బయటకు రాకుండా ఉండేందుకు యాజమాన్యం శతవిధాల ప్రయత్నం చేస్తున్నట్లు బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# వినుకొండ ఎమ్మెల్యే ఆంజనేయులుకు గ్రామీణ వైద్యుల సంఘం నేతల వినతిపత్రం



**గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎమ్మెల్సీ, తొండెపు దశరథ జనార్ధన్ సూచనతో జరుగుతున్న ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అనే కార్యక్రమంలో భాగంగా వినుకొండ ఎమ్మెల్యే జి వి ఆంజనేయులు కు గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి లంకదాసరి ప్రసాదరావు నేతృత్వంలో బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీస్నర్స్ అసోసియేషన్ నాయకులు విజ్ఞాపన పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తెరిగి ఉన్నారని తాము కూడా ఆయన వద్ద ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఎంపిఏ ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందూరి ఉమాశంకర్, ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్ష వర్కింగ్ ప్రెసిడెంట్ లు సాగిరాజు ఉదయభాస్కరరాజు, గుదే నాగ చంద్ర శేఖర్ గ్రామీణ వైద్యుల ఫెడరేషన్ ఉపాధ్యక్షులు జి.వి గోవిందరాజులు, ఆంజనేయులు, పలువురు వినుకొండ ప్రాంత ఆర్ఎంపి, పిఎంపి వైద్యులు పాల్గొన్నారు.

# చిన్నారులతో డిఎస్పీ ధీరజ్ వినీల్ ముచ్చట్లు..



**గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) :** స్థానిక డిఎస్పీ ఆఫీసు సమీపంలోని మున్సిపల్ అప్పర్ ప్రైమరీ స్కూల్ చిన్నారులతో డిఎస్పీ ధీరజ్ వినీల్ ముచ్చటించారు. తొలుత చిన్నారులను అందరితో పరిచయం వ్యాఖ్యలు చేస్తూ.. ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా స్కూల్ పిల్లలకు డిఎస్పీ పలు సూచనలు చేశారు. ముఖ్యంగా అపరిచిత వ్యక్తులు పిలిస్తే వారి వెంట వెళ్ళకూడదని, అలాగే వారు ఇచ్చే తినుబండాలు, డబ్బులు తీసుకోకూడదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలనీ, తల్లిదండ్రులను గౌరవించాలని సూచించారు. చెడు సావాసాలు చేయరాదంటూ.. సెల్ ఫోన్లు ఎక్కువ వాడుకూడదని సున్నితంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, ఆయాలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● గుడివాడ 8, 9 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే..

ఏడాదిపాలనలో ప్రభుత్వ సంక్షమం, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే రాము..





**గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) :** పేద వర్గాల సంక్షేమం, రాష్ట్ర అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. పట్టణంలోని 8, 9 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని ఎమ్మెల్యే రాము మంగళవారం ఉదయం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఆత్మీయంగా పలకరించిన ఎమ్మెల్యే రాము.. ఏడాది కూటమి పాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానంటూ ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రాము మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకెలన్నదే చంద్రబాబు సంకల్పమన్నారు. రాష్ట్రం మెరుగైన పాలన వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటిని పరిష్కరించడానికి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో విప్లవాత్మ కమైన మార్పులు తీసుకొస్తామన్నారు. దేశానికి తలమానికంగా నిలిచేలా సుపరిపాలన అందించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే రాము పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, పోలాసి ఉమా, చేకూరు జగన్మోహన్రావు, గోకవరపు సునీల్, సర్కార్, మున్వీర్, రఫీ, గడ్డం దాస్, పట్టపు చిన్న, జబీన్, సత్య సాయి, మహేష్, సురేంద్ర, దేశ పోగు ఇమ్మానుయేలు, ఆదినారాయణ.. 8వార్డు టిడిపి నాయకులు ఆరేపల్లి పండు, వద్దాది నాగరాజు, వాసుపల్లి శారద, కొమ్ము సుబ్రమణ్యం, మీనా, తోట వెంకటేష్, చీకటి శేషు, వద్దాది మహేష్, ఏడుకొండలు, నేక్కల శ్రీనివాసరావు, గుర్జాపు రాంబాబు.. 9వ వార్డు టిడిపి నాయకులు పెద్దింటి రమేష్, పొగిరి రమణ, పవన్ ఆదిత్య, కునుకు మోహన్ మురళి, ఓలేటి రమేష్, జీ.కృష్ణారావు, పలువురు టిడిపి నాయకులు, అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ఎజెండా: యార్లగడ్డ





**హనుమాన్ జంక్షన్,జూలై 15 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యల పరిష్కారం ఎజెండాగా ముందుకు సాగుతున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బాపులపాడు మండలం రంగయ్యప్పారావుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మెను సోమవారం రాత్రి యార్లగడ్డ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తమ గ్రామ అడ్డరోడ్డు వద్ద ఆర్టీసీ బస్ స్టాప్ ను తొలగించారని దానిని పునరుద్ధరించాలని గ్రామస్తులు యార్లగడ్డ కు విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన ఆయన ఆర్టీసీ అధికారులతో మాట్లాడి తక్షణం బస్ స్టాప్ ను ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో సాగునీటి కొరత ఉందని రైతులు తెలుపగా ఇరిగేషన్ ఉన్నత అధికారులతో మాట్లాడి తక్షణమే సాగునీటి ఇబ్బందులు తొలగేలా ఏలూరు కాలువకు సరిపడా నీటిని విడుదలను చేయాలని ఆదేశించారు. గ్రామంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి ఫిల్టర్ లను శుభ్రం చేసి సురక్షిత నేటి అందించాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని అంగన్వాడీల ప్రహరీ గోడల నిర్మాణానికి రూ. 1.51కోట్ల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎం ఎన్ కే రోడ్డు నుండి ఈ గ్రామానికి ప్రధాన రహదారిని రూ.5.5 కోట్ల ఖర్చుతో పునర్ నిర్మిస్తున్న సంగతి గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పనితీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సొంత నిధులతో జెండా స్తూపాన్ని నిర్మించిన పరుచూరి రామకృష్ణను ఈ సందర్భంగా యార్లగడ్డ శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దయ్యాల రాజేశ్వరరావు, పొట్లూరి ప్రసాద్, పొట్లూరి రాము, మున్నంగి బాబురావు, లింగం శ్రీధర్, కానూరి వేణుగోపాలరావు, పొట్లూరి రాంబాబు, తుమ్మల రాంబాబు, మామిడాల సుబ్బారావు, పరుచూరి బుచ్చిరామయ్య, కొత్తపల్లి రాజేశ్వరవు, కాట్రగడ్డ చిట్టియ్య, ధోనే రాము, ధోనే అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టివిబిఎల్ నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు

-శుభాకాంక్షలు తెలిపిన వైశ్యప్రముఖులు పోకూరి, జవ్వాజి, గోకవరపు..



**గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, ఆధ్యాత్మిక సేవాతత్పరులు, తుమ్మలపల్లి వెంకట బాబా లక్ష్మీనాగేశ్వరరావు 75వ పుట్టినరోజు వేడుకలను ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ నేతల ఆధ్వర్యాన స్థానిక రాజేంద్ర నగర్లు ప్రైయివేట్ మినీ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు, శకుంతల దంపతులు బర్త్ డే కేక్ను కట్ చేశారు. పలువురు వారిని నూతన వస్త్రాలు, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జవ్వాజి గంగరాజు, ఆర్యవైశ్య కళ్యాణ మందిర నిర్వహణ సంఘం అధ్యక్షులు పోకూరి మోహనరావు లు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా అయ్యప్ప ఆలయం అభివృద్ధికి నిర్విరామ సేవలు అందించడంతో పాటు ప్రస్తుతం కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ అన్నదాన కమిటీ చైర్మను గాను ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చలువాది మోహనరావు, సముద్రాల జగ్గారావు, చిన్నం గంగాధర రావు, గోకవరపు శ్రీనగేష్, తాడికొండ నాగరాజు, సామి రామ్మోహ నరావు, దండమూడి సీతారామస్వామి, శేగు వెంకట రామా రావు, సముద్రాల వెంకన్న బాబు, నేరెళ్ళ ప్రసాద్, తాడికొండ నాగరాజు, జవ్వాజి ప్రసాద్, బాలాజీ, తిరివీధి వెంకట సుబ్బారావు, పలువురు వైశ్య ప్రముఖులు మరియు తుమ్మలపల్లి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సభ్యులుగా రామిదేని వేణుబాబు

● ఉన్నత స్థాయి కమిటీలో గుడివాడకు చెందిన వేణుబాబుకు స్థానం దక్కడంపై హర్షం వ్యక్తం చేస్తున్న టిడిపి నేతలు..



**గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) :** సీనియర్ టిడిపి నాయకులు, సేవా తత్పరుడు రామిదేని వేణుబాబు కీలకమైన కృష్ణాజిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఆయన నియమితులయ్యారు. ఈ మేరకు కలెక్టర్ బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ స్థాయి ప్రజా ప్రతినిధులు, ఎస్పీ, గెజిటెడ్ అధికారులు సభ్యులుగా ఉండే ఈ కీలక కమిటీలో వేణుబాబు నియమితులు కావడం విశేషం. రాజకీయాల్లో ప్రజల పక్ష పోరాటాలు చేస్తూనే,లయన్స్, వాకర్స్ క్లబ్ లాంటి అనేక స్వచ్ఛంద సంస్థల్లో వేణుబాబు క్రియసీలకంగా సాగుతూ విశేషంగా సేవా కార్యక్రమాల నిర్వహణలో భాగస్వామ్యం అవుతుంటారు. ముఖ్యంగా ప్రణవాశ్రమం నిర్వహణలో వేణుబాబు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఉన్నత స్థాయి కమిటీలో వేణుబాబు నియమితులు కావడం పట్ల గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ టిడిపి నాయకులు, పలు స్వచ్ఛంద సామాజిక సంస్థల సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.

# పర్యావరణాన్ని కాపాడండేందుకు విద్యార్థులు ముందుకు రావాలి

● మానికి రెడ్డి సత్యనారాయణ ● తల్లి కి గుర్తుగా మొక్కను నాటాలి









**కాకినాడ,జూలై 15 (వార్తాప్రభ) :** మిషన్ యువజన సేవ సంఘం,మానికి రెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక కాకినాడ లోని ఎంఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన మై భారత్ శాఖ సహకారంతో ఎక్ పెడ్ మా కీ నామ్ (తల్లికి గుర్తుగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటడం) అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.పర్యావరణం అనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి, వారికి సర్టిఫికెట్స్, బహుమతులు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిధి మానికి రెడ్డి. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణాన్ని కాపాడాలని,నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. మై భారత్ సభ్యులు అయిన సూరపురెడ్డి సత్య సూర్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక మొక్కను దత్తత తీసుకుని పెంచాలని భవిష్యత్తు తరాల కోసం ప్రకృతిని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.ఉషారాణి,ఎన్ ఎస్ ఎస్ కో-ఆర్డినేటర్ , కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఏటిఎస్ విధానం ద్వారా బ్రేక్‌లు చేసే విధానం రద్దు చెయ్యాలి

-శ్రామిక హక్కుల పోరాట సంఘం నాయకులు





**గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) :** ట్రాన్స్పోర్ట్ రంగాన్ని కి సంబంధించి ఇకమీదట వెహికల్ ఫిట్నెస్కి బ్రేక్ చేయడానికి ప్రైవేటు సంస్థలకు అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అలాగే ఆర్టీవో డిపార్ట్మెంట్ని ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ ట్రాన్స్పోర్ట్ రంగ యూనియన్ నాయకులు ఆర్టీవో కార్యాలయాన్ని దిగ్బంధనం చేశారు. ఈ కార్యక్రమానికి ది గుడివాడ ఇండస్ట్రియల్ అండ్ ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్.. శ్రామిక హక్కుల పోరాట సంఘం అనుబంధం లు తమ మద్దతు తెలియజేయడం జరిగింది. యూనియన్ గౌరవాధ్యక్షుడు టి. లక్ష్మణరావు మాట్లాడుతూ మోడీ అదాని ప్రైవేటీకరణ పేరుతో ఈ దేశాన్ని కోల్లగొడుతున్నారు. అదానికి రైల్వే రంగాన్ని ప్రైవేటీకరణ చేసిన తర్వాత లారీలలో వెళ్లే ముడుసరుకు అంతా రైల్వే ద్వారా తరలించబడుతుంది దానివల్ల ట్రాన్స్పోర్ట్ రంగం బాగా దెబ్బతిన్నది ట్రాన్స్పోర్ట్ రంగం మీద ఆధారపడినటువంటి కార్మికులు గుడివాడ ఆటోనగర్లో వేల సంఖ్యలో అలాగే దేశంలో కోట్ల సంఖ్యలో ఉన్నారు. కాబట్టి ఈ ప్రైవేటీకరణ విధానాన్ని ఆపాలని ట్రాన్స్పోర్ట్ రంగాన్ని కాపాడాలని కోట్లాదిగా ఉన్న కార్మిక కుటుంబాల్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు లేనిపక్షంలో ట్రాన్స్పోర్ట్ రంగ యజమానులు భవిష్యత్తులో చేసేటటువంటి ఆందోళన కార్యక్రమాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు అబ్దుల్ హమీద్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ కుద్దుస్, ఉపాధ్యక్షులు బొబ్బరపల్లి ఆంజనేయులు, నాయకులు షేక్ మొహిద్దిన్ భాష, కల్వకుంట నాగరాజు రాజు బోయిన వీర్రాజు రెడ్డి నాగరాజు రబ్బ జోజి రాజు అన్నమనేడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మానవతా సంస్థ గుడివాడ శాఖకు 25వేల విరాళం -దాత కామినేని దుర్గ



కీ॥శే॥ ఎడ్లూరి శ్రీ రంగనాథ్

**గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) :** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ శాఖకు శాంతినగర్ వాస్తవ్యులు శ్రీమతి కామినేని దుర్గ గారు వారి కుమారుడు కీ॥శే॥ ఎడ్లూరి శ్రీ రంగనాథ్ జ్ఞాపకార్థం 25వేల రూపాయలను విరాళంగా ఇచ్చి మానవతా సేవా కార్యక్రమాలకు ఉపయోగించమని చెప్పినారు. ఈ సందర్భంగా కీ.శే. ఎడ్లూరి శ్రీ రంగనాథ్ గారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, శ్రీమతి కామినేని దుర్గ గారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుని కృపతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలగాలని వారికి రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, ఉమ్మడి కృష్ణాజిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీర శేషగిరి రావు, ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు శ్రీమతి దండమూడి జయలక్ష్మి, గుడివాడ శాఖ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాల్ రావు, అధ్యక్షులు దండమూడి సీతారామస్వామి, కో చైర్మన్ గోపిరెడ్డి, కన్వీనర్ మారుతి ప్రసాద్ లు ధన్యవాదాలు తెలిపారు.

# రూ.50వేల స్పోర్ట్స్ స్కాలర్షిప్‌కు ఎంపికైన గుడివాడ ఎస్‌పిఎస్ ఎంహెచ్ స్కూల్ విద్యార్థిని..





**గుడివాడ,జూలై 15 (వార్తాప్రభ) :** గన్నవరం జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్‌లో జరిగిన హెచ్‌సిఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా స్కాలర్షిప్ పంపిణీ.. క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు స్పోర్ట్స్ స్కాలర్షిప్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.వినీషా ఎస్‌పిఎస్ ఎంహెచ్ స్కూల్ గుడివాడ కు చెందిన క్రీడాకారిణి ఖో-ఖో క్రీడలలో అత్యున్నత ప్రతిభ కనబరిచినందుకు గాను 2025-2026 సంవత్సరానికి గాను 50,000/- స్పోర్ట్స్ స్కాలర్షిప్ కు ఎంపిక కావడం జరిగినది. ఈ క్రీడా స్కాలర్షిప్ చదువుతున్నంతకాలం హెచ్‌సిఎల్ ఫౌండేషన్ ప్రతి సంవత్సరం ఇవ్వటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో హెచ్‌సిఎల్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ శివ ప్రసాద్, ఫౌండేషన్ డైరెక్టర్ శ్రీమతి సెమిసిరి, పాఠశాల ఉపాధ్యాయుని సుశీల మరియు ఖో -ఖో సంఘం అధ్యక్షులు మడక ప్రసాద్ ల చేతులు మీదగా ఈ చెక్కును అందజేశారు. ఈ నేపథ్యంలో ఖో-ఖో సంఘ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కార్యదర్శి మద్దినేని సత్యప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు వై. కిరణ్ కుమార్ లు మరియు పాఠశాల సిబ్బంది క్రీడాకారిణి వినీషాను అభినందించారు.

# కర్ణాటక ఉప ముఖ్యమంత్రి ని కలసిన శొంఠి నాగరాజు



**పెడన,జూలై 15 (వార్తాప్రభ) :** కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ను ఏపీ ఓబీసీ సెల్ చైర్మన్ శొంఠి నాగరాజు మంగళవారం అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్బంగా రాష్ట్ర రాజకీయ పరిణామాలు బీసీల భవిష్యత్‌పై సుదీర్ఘ చర్చ జరిగింది వైయస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి ఆంధ్రాలో పూర్వ వైభవం తిరిగొస్తుంది అనినాగరాజు అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ ఓటు శాతం కచ్చితంగా పెరుగుతుంది అని ఓబీసీ విభాగాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత బలంగా తీర్చిదిద్దేందుకు కృషి కొనసాగుతుంది అని చెప్పారు.



బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ డా. ఏ మల్లిఖార్జున్ ను మర్యాదపూర్వకంగా కలిసిన విద్యుత్ బీసీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ ముప్పసాని రామకృష్ణ,యాదవ సంఘం స్టేట్ జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్,ప్రముఖ న్యూట్రీషియన్ వాడకుప్ప సుధాకర్
విజయవాడ,జూలై 15 (వార్తాప్రభ) :

## జి.కొండూరు సచివాలయం సిబ్బంది కి ఘన సన్మానం





**జి.కొండూరు,జూలై 15 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామ సచివాలయం సిబ్బందిని గ్రామ పంచాయితీ సర్పంచ్ మండల అరుణ, మండల ఈ ఓ పి ఆర్ అండ్ ఆర్ డి శ్రీనివాసరావు, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు మంగళవారం ఘనంగా సన్మానించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో భాగంగా జి.కొండూరు సచివాలయాలకు సంబంధించి 10 మంది సచివాలయ సిబ్బంది బదిలీ అయ్యారు.గ్రామపంచాయతీ తరపున కార్యదర్శి బసవలింగేశ్వరరావు బదిలీపై వెళ్తున్న సిబ్బందికి వీడ్కోలు సభ ఏర్పాటు చేసి వారికి మెమొంటోలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## డా. కె. ఎల్.రావు సేవలు చిరస్మరణీయం





**మైలవరం,జూలై 15 (వార్తాప్రభ) :** డా.కె.ఎల్.రావు అందించిన సేవలు చిరస్మరణీయమని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. అప్పారావు అన్నారు.కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగం మరియు ఎన్.యస్.యస్. యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం డా.కానూరి లక్ష్మణ రావు 123వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డా. కె. ఎల్.రావు చిత్రపటానికి ప్రిన్సిపాల్ పూలమాలవేసి నివాళుల ర్పించారు.అనంతరం అప్పారావు మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ కి చెందిన డా.కె.యల్.రావు తెలుగు జాతికి చేసిన సేవలు మరువరానివని, ఆయన నిర్ణయాల వల్ల నాగార్జున సాగర్, పులిచింతల వంటి బహుళార్థసాధక ప్రాజెక్టులు రూపకల్పన జరిగిందని కొనియాడారు. ఇంజనీరింగ్ విద్యార్థిని, విద్యార్థులు ఆయా రంగాలలో నిష్ణాతులుగా తయారవ్వాలని, చదువుతో పాటు నూతన ఆవిష్కరణలకు రూపకల్పన చేయాలని సూచించారు.ఈ సందర్భం గా విద్యార్థులకు నిర్వహించిన పోస్టర్ ప్రెజెంటేషన్ నందు విజేతలుగా నిలిచిన వారికి ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగాధిపతి డా.కె.వి.రమణ ,యన్.యస్.యస్.ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి.శివహరిప్రసాద్, ఎన్.యస్.యస్. అసిస్టెంట్ ఆఫీసర్ శీలం ఉమామహేశ్వర రెడ్డి, సివిల్ విభాగపు యన్.యస్.యస్ ఇంఛార్జ్ డా.సి.రాజమల్లు వివిధ విభాగాధిపతులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



విజయవాడలో ఏపీ పొల్యూషన్ బోర్డు చైర్మన్ పి. కృష్ణయ్యను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన విద్యుత్ బీసీ సంఘం జనరల్ సెక్రటరీ ముప్పసాని రామ కృష్ణ,యాదవ సంఘం స్టేట్ జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్,న్యూట్రీషియన్ వాడకుప్ప సుధాకర్
–విజయవాడ,జూలై 15 (వార్తాప్రభ) :

# మైలవరం నారాయణ స్కూల్ లో తల్లికి వందనానికి మంగళం

● 230 మంది విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు పడని వైనం ● ఆధార్ నెంబర్లు తప్పుగా ఎంటర్ చేయడంతో 230 మంది విద్యార్థులపై అనర్హత వేటు ● నారాయణ స్కూల్ వద్ద తల్లిదండ్రుల ఆందోళన ● సిబ్బంది నిర్లక్ష్యంతో తల్లికి వందనం పథకానికి దూరమయ్యామంటూ ఆవేదన








**మైలవరం,జూలై 15 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలోని నారాయణ స్కూల్ లో సిబ్బంది తల్లికి వందనానికి మంగళం పాడారు. విద్యార్థుల ఆధార్ నెంబర్లు తప్పుగా ఎంటర్ చేయడంతో 230 మంది విద్యార్థులపై అనర్హత వేటు పడింది.మొదటి విడతలో తల్లికి వందనం డబ్బులు పడలేదని స్కూల్ ప్రిన్సిపాల్ దృష్టికి తల్లిదండ్రులకు తీసుకువెళ్లగా పడతాయిలే కంగారు పడవద్దని చెప్పడంతో చేసేది లేక పిల్లల తల్లిదండ్రులు రెండో విడత వరకు వేచి చూశారు. అయినప్పటికీ అకౌంట్లో తల్లికి వందనం పథకం డబ్బులు పడకపోవడంతో మరోసారి తల్లిదండ్రు లు స్కూల్ ప్రిన్సిపాల్ ను ఆశ్రయించారు.దీంతో ఎక్కడ తేడా వచ్చిందోనని అడ్మినిస్ట్రేషన్ సిబ్బందిని ప్రిన్సిపాల్ అడుగగా విద్యార్థుల ఆధార్ నెంబర్లు తప్పుగా నమోదు చేయటం వల్లే తల్లికి వందనం 11 డబ్బులు ఎకౌంట్లో పడలేదని తేలింది. విషయం తెలిసిన తల్లిదండ్రులు మంగళవారం పెద్ద సంఖ్యలో స్కూల్ కి ఆందోళనకు దిగారు. తల్లికి వందనం డబ్బులు పడలేదని నెల రోజులు గా అడుగుతుంటే ప్రిన్సిపాల్, సిబ్బంది మాటలతో మభ్య పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొదటి విడతలో తల్లికి వందనం డబ్బులు పడలేదని తెలిసి కూడా క్రాస్ చెక్ చేసుకోకుండా ప్రిన్సిపాల్ స్కూల్ అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని తల్లిదండ్రులు వాపోయారు. కేవలం ప్రిన్సిపాల్,సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తల్లికి వందనం పథకానికి మా బిడ్డలు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.తల్లికి వందనం పథకంపై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది,యాజమాన్యంపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.మరోవైపు ఆధార్ నెంబర్లు అప్డేట్ చేస్తున్నట్లు స్థానిక మండల విద్యాశాఖ అధికారు లు చెబుతున్నారు.మొత్తం 230 మంది విద్యార్థుల ఆధార్ నంబర్లు సరి చేస్తున్నట్లు వెల్లడించారు. పాఠశాలలో మొత్తం 700 మంది విద్యార్థులు ఉన్నారు.తల్లిదండ్రుల నుంచి ఫీజులు వసూలు చేసే అంత శ్రద్ధ చూపే సిబ్బందికి తల్లికి వందనం పథకం పై దృష్టి సారించకపోవడం ఏమిటని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.సరైన సమాధానం చెప్పడంలోనూ సిబ్బంది, ప్రిన్సిపాల్ నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.ఇదిలా ఉంటే జరిగిన ఉదంతంపై జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాల నుంచి ఎక్స్ప్లెనేషన్ అడిగినట్లు తెలిసింది.ప్రైవేటు పాఠశాలలపై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.

# సాగునీరు సకాలంలో అందించాలి




**అమలాపురం,జూలై 15 (వార్తాప్రభ) :** ఆయకట్టులో స్థిరీకరించ బడిన ప్రతి ఎకరాకు సాగు నీరు సకాలంలో అందించే దిశగా జల వనరులు వ్యవసాయ రెవెన్యూ అధికారులు పూర్తి భాగస్వామ్యం వహించాలని జిల్లా కలెక్టరు ఆర్ .మహేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం రెవెన్యూ, వ్యవసాయ జల వనరుల శాఖ అధికారుల సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి సాగునీటి సరఫరా స్థితిగతులపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో సాగునీరు సకాలంలో కాలువ చిట్ట చివరి ఆయకట్టు భూములకు చేరడం లేదని ఫిర్యాదులు వస్తున్నాను వీటిపై అధికారులు వెంటనే స్పందించి తగు పరిష్కార మార్గాలు సూచించాలని ఆదేశించారు.పంట కాలువలకు పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల చేయడం లేదని అదేవిధంగా కాలువ చివరి ఆయకట్టుకు సాగునీరు అందక రైతులు ఇక్కట్లు పడుతున్నట్లు ప్రతికూల వార్తలు ప్రచురితమవుతున్నాయని వీటిపై అధికా రులు దృష్టి పెట్టి పరిష్కారానికి చర్యలు గైకొనాలన్నారు.జల వనరుల శాఖ సహాయ ఇంజనీర్,మండల వ్యవసాయ అధికారి సంబంధిత తాహాశీల్దారు బృందం కాలువలు వెంబడి తనిఖీలు నిర్వహించి ఎక్కడ ఎక్కడ ఆక్రమణలు ఉన్నాయో గుర్తించడంతో పాటు సాగునీరు సవ్యంగా ఎందుకు పారడం లేదు కారణాలను అన్వేషించి పరిష్కార దిశగా చర్యలు గై కొనాలని ఆదేశించారు. కాలువలను పూడికచేత పనులకు సంబంధించి గతంలోననే ప్రతిపాదనలు సమర్పించి ఉన్నట్లయితే మరల రీజైండర్లు సమర్పించాలని ఆదేశించారు.పై స్థాయి నుంచి క్రింది స్థాయి వరకు స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ ప్రకారం నీటి విడుదల జరుగుతుందని అయితే కొన్ని కారణాలవల్ల కాలువలలో సాగునీరు కొన్నిచోట్ల కాలువ మధ్యలో భూములను ముంచే స్తుందని ఈ అడ్డంకులను గుర్తించి సవ్యంగా పారేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు.డ్రైనేజీలలో పూడికతీత పనులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి క్లీనింగ్ కు చర్యలు చేపట్టాలని డ్రైనేజీ ఇంజ నీర్లను ఆదేశించారు. కాలువలలో సాగునీటి ప్రవాహాలను నిర్దేశత స్థాయిలలో నిర్వహిస్తూ సమృద్ధిగా సాగునీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు నిశాంతి,జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు జలవనరులు ఇంజనీర్లు డ్రైనేజీ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జీజీహెచ్ లో సీఎస్ఆర్ నిధులు రూ.78.77 లక్షల విలువైన యంత్ర పరికరాలు, ఆధునీకరించిన పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టరు షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ



**కాకినాడ,జూలై 15 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించే చర్యల్లో భాగంగా మౌలిక సదుపాయాలు మెరుగుపరిచే లక్ష్యంతో కాకినాడలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థలు ఓఎన్జీసీ, యూనివర్సిటీ ఆఫ్ బయో ఫ్యూయల్స్ ప్రై.లి, జెమిని ఈడిబల్ ఆయల్ పరిశ్రమలకు సంబంధించి సీఎస్ఆర్ నిధులు రూ. 78.77 లక్షల విలువైన యంత్ర పరికరాలు, ఆధునీకరించిన పనులను మంగళవారం జిల్లా కలెక్టరు షణ్మోహన్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జీజీహెచ్ వైద్య అధికారులతో కలిసి ప్రారంభించారు. తొలుత జీజీహెచ్ ట్రామాకేర్ బ్లాక్ లో న్యూరాలజీ, పలమనాలజీ, అనస్థీషియా,కార్డియాక్ విభాగాలకు సంబంధించిన యంత్ర పరికరాలను,న్యూరో ఓపీ షెడ్ ను జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్సీ కె.పద్మశ్రీ, జీజీహెచ్ వైద్య అధికారులు రిర్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆర్థోపెడిక్ ఓపి బ్లాక్ వద్ద ప్రవెంటివ్ ఆంకాలజీ షెడ్ ను ప్రారంభించారు. అనంతరం ఆధునీకరించిన బ్లడ్ శాంపిల్ కలెక్షన్ ఓపీ షెడ్ ను జిల్లా కలెక్టరు, ఎమ్మెల్సీ,ఏపీఎండీసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, ఆర్ఎంసీ ప్రిన్సిపల్ డా.ఎ. విష్ణువర్ధన్, డా. శ్రీనివాసన్, ఓఎన్జీసీ జీఎంహెచ్ఆర్ కె.సునీల్ కుమార్, సీపీవో పీ త్రినాథ్, ఏపీఎంఎస్ఐడిసి ఈఈ సీహెచ్ రత్నరాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీ మార్గదర్శమే పేదలకు మేలిమి బంగారం..

● 245 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న మహానగర్ లయన్స్‌క్లబ్
● 180 కుటుంబాలను దత్తత తీసుకున్న అమ్మా అసోసియేషన్ ● ఇదే స్ఫూర్తితో మరింత మంది మార్గదర్శులుగా ముందుకురావాలి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,జూలై 15 (వార్తాప్రభ) :** సమాజాన్ని పేదరికం నుంచి దూరం చేయాలనే గొప్ప లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన పీ4 విధానంలో మేము సైతం భాగమవుతామంటూ విజయవాడ మహానగర్ లయన్స్ క్లబ్, ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మా)లు ముందుకురావడం అభినందనీయమని.. ఈ సంస్థలను స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది మార్గదర్శులుగా ముందుకురావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. పీ4 విధానం కింద బంగారు కుటుంబాలను దత్తత తీసుకొని ఆ కుటుంబాల అభివృద్ధికి మార్గదర్శిగా వ్యవహరిస్తామని.. సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర సాకారానికి కృషిచేస్తామంటూ ప్రతిజ్ఞ పత్రాలను విజయవాడ మహానగర్ లయన్స్ క్లబ్, ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ఎప్పుడూ లేని విధంగా శూన్య పేదరికం లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 విధానాన్ని తీసుకొచ్చిందని, . బంగారు కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు ముందుకు రావాలని ఇచ్చిన పిలుపునకు చాలామంది వ్యక్తులు, సంస్థలు స్పందించి ముందుకురావడం సంతోషాన్నిస్తోందన్నారు. సమాజం మనకెంతో ఇచ్చింది.. తిరిగి మనం సమాజానికి ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో ఇప్పటికే దాదాపు 1,500 మంది మార్గదర్శులుగా నమోదయ్యారన్నారు. బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా పిల్లలకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు, వైద్య సేవలు తదితరాలకు మార్గదర్శులు మద్దతునిస్తారన్నారు. పీ4 విధానం అమల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజయవాడ మహానగర్ లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ వక్కలగడ్డ భాస్కరరావు, జోన్ ఛైర్‌పర్సన్ ఎన్‌వీ గుప్తా, కార్యదర్శి ఎల్.నాగబెనర్జీ, పాస్ట్ ప్రెసిడెంట్స్ ఐ.లక్ష్మణరావు, కందుల నాగేశ్వరరావు, అదేవిధంగా ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గారపాటి సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు దోనేపూడి దుర్గాప్రసాద్, జీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల స్వామివారికి రూ.44.81 లక్షల విరాళం

-చెక్కు అందజేసిన గ్రామీణ బ్యాంక్ చైర్మన్



**విజయవాడ,జూలై 15 (వార్తాప్రభ) :** తిరుమల తిరుపతి దేవస్థానానికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి 44 , 81 , 059 రూపాయల విలువైన చెక్కును విరాళంగా అందజేశారు. భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకుని అలిపిరి చెక్పోస్ట్ వద్ద ఏర్పాటు చేయబోయే సెక్యూరిటీ లగేజ్ స్కానర్ కోసం ఈ విరాళాన్నిఅందజేస్తున్నట్లు ప్రమోద్ కుమార్ రెడ్డి తెలిపారు .తిరుమల తిరుపతి దేవస్థానం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకయ్య చౌదరి కార్యాలయంలో ఈ చెక్కును అందజేసినట్లు గ్రామీణ బ్యాంకు చైర్మన్ తెలిపారు. తిరుమలకు వచ్చే భక్తుల భద్రతను మరింత మెరుగుపరిచేందుకు బ్యాంకు తన వంతు సేవగా వివరాలు అందించిందని ఆయన పేర్కొన్నారు. సమాజానికి సేవ చేసే లక్ష్యంతో ముందుకెళుతున్న ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ప్రధాన లక్ష్యం గా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ప్రాంతీయ మేనేజర్ ప్రకాష్ రత్నబాబు కూడా పాల్గొన్నారు.

## సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం ఎమ్మెల్యే కాగిత....



**కృత్తివెన్ను,జూలై 15 (వార్తాప్రభ) :** ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు.కృత్తివెన్ను మండలం చిన గొల్లపాలెం పంచాయతీలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించడం జరిగింది. ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఒడుగు తులసీ రావు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నెంటి రత్తయ్య డీసీ చైర్మన్ నెక్కంటి భాస్కరరావు వైస్ డీసీ చైర్మన్ బొర్రా ఏడు కొండలు సర్పంచ్ బస్వాని బంగారు రాజు కొమ్మళ్ల పూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీను తమ్ముమురళీ తమ్ము వీర్రాజు వేముల హరిబాబు దాసరి బాల ఏసు జిల్లా మల్లికార్జున అంగరరంగనాథ్ మువ్వల జోషి నాగిడి చెన్నకేశవరావు వలవలతాతాజి కొప్పర్తిరంగారావు కూనసాని చిన్న చేకూరి వెంకట్రావు నడకుదిటి ఆంజనేయులు పాలపర్తి తాతాజీ పాలపర్తి ప్రకాష్ బస్వాని అశోక్ కొక్కిలిగడ్డపరమేశ్వరావుజల్లాదానయ్య జిల్లా రమేష్ నడకుదిటివెంకటరెడ్డి యాదంరెడ్డికొండ, కొక్కిలిగడ్డ పరమేశ్వరరావు, కరీంశెట్టి చిన్నారి దానా రాంబాబు కోప్పిడి వెంకన్న బాబు సురగాని బ్రహ్మం నడకుదుటి వీర్రాజు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భక్తుల సౌకర్యార్థం కూలింగ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు



**మోపిదేవి/అవనిగడ్డ,జూలై 15 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవి గ్రామం లో కొలువై ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానమునకు వచ్చు భక్తుల సౌకర్యార్థం 500 లీటర్ల సామర్థ్యం కలిగిన కూలింగ్ ప్లాంట్ ను ( కావలసిన మేర చల్లపరుచుకునే విధంగా ) దేవస్థానం తరుపున ఏర్పాటు చేశారు .డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు పూజాకార్యక్రమాల అనంతరం వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## సుపరిపాలన లో తొలి అడుగు.. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం



**ఆగిరిపల్లి, జూలై 15 (వార్తాప్రభ) :** సు పరిపాలన లో తొలిఅడుగు– ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం లో నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం గ్రామ పరిధిలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నరదల సాంబయ్య,గ్రామ పార్టీ మాజీ సెక్రటరీ నల్లమోతు మురళి గారులి పార్టీ సీనియర్ నాయకులు “గ్రామ మాజీ సర్పంచ్ మాదు బిక్షాలు,” ‘9వ వార్డు నెంబర్ నల్లమోతు డేవిడ్, “సీనియర్ నాయకులు నల్లమోతు బాబురావు, నరదల రాంబాబు,నరదల శీను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకొని పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188